నవతెలంగాణ
మహబూబ్‌నగర్
సోమవారం | మార్చి 04, 2024 | www.navatelangana.com

## ఇంటర్ స్పాట్ వ్యాల్యువేషన్ ప్రారంభం

**నవ తెలంగాణ- మహబూబ్ నగర్**

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని బాలుర జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియేట్ పరీక్షల మూల్యాంకన కేంద్రం ప్రారంభమైనట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి డా. శ్రీధర్ సుమన్ ఒక ప్రకటనలో తెలియజేసారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని వనపర్తి, నారాయణపేట, గద్వాల, నాగర్ కర్నూల్ జిల్లాల్లో పని చేస్తున్న అధ్యాపకులు ఈ మూల్యాంకనంలో పాల్గొననున్నారు. ఇంటర్ బోర్డు ఆదేశాల మేరకు క్యాంపు లో కోడింగ్, పార్సిల్, వ్యాల్యువేషన్ తదితర కీలక అధికారులు పనులు ప్రారంభించారని తెలిపారు. ఈ వ్యాల్యువేషన్ కేంద్రంలో 4 లక్షల పైగా సమాధాన పత్రాల మదింపు చేయనున్నారు. 4వ తేదీ సోమ వారం నుండి సంస్కృత సబ్జెక్టు వ్యాల్యువేషన్ ప్రారంభం కానుందన్నారు.సంబంధిత అధ్యాపకులు ఇంటర్ పరీక్షల వేళల అనంతరం అనగా 12 గం. తర్వాత మూల్యాంకనం చేయాలని సూచించారు. బోర్డు ఆదేశాలను తప్పక పాటించాలన్నారు. ,సంబంధిత కళాశాలల ప్రిన్సిపాళ్లు వెంటనే అధ్యాపకులను రిలీవ్ చేయాలని ఆదేశించారు.

## పల్స్ పోలియోప్రారంభం



**నవతెలంగాణ- బాలానగర్**

బాలానగర్ మండల కేంద్రంలో పల్స్ పోలియో చుక్కలను బాలానగర్ మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుమ్మల వెంకటేశ్వర రెడ్డి ఆదివారం గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో పసిపిల్లలకు చుక్కల మందును ప్రారం భించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జీరో నుంచి ఐదు సంవత్సరాల వరకు పసిపిల్లలకు అవిటి అవయవాలు రాకుండా ఉండేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమం ప్రతి సంవ త్సరం నిర్వహిస్తుందన్నారు. ప్రతి ఒక్కరు పోలియో చుక్కను తమ పిల్లలకు వేయించుకోవాల్సిందిగా కోరారు. బస్టాండ్ కూడాలి వద్ద, రైల్వే స్టేషన్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఆశా వర్కర్లు , గామ పెద్దలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలంలో ప్రైవేటు డబ్బాలను తొలగించాలి



**నవతెలంగాణ- బాలానగర్**

బాలానగర్ ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో సర్వేనెంబర్ 24 అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఒకే దగ్గర ఉన్నాయి తహసీల్దార్ ఎంపీడీవో వ్యవసాయ శాఖ ఈజీఎస్ గ్రంథాలయం మహిళా సమాఖ్య భవనాలు ఒకే దగ్గర ఉన్నాయి. ఈ స్థలం గత 20 సంవత్సరాల కిందట లక్ష్మారెడ్డి ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించుకోవడానికి స్థలాన్ని నాలుగు ఎకరాల పొలాన్ని ఇచ్చారు. అప్పటినుంచి ఇప్పటివరకు ప్రభుత్వ కార్యాలయాల ముందు భాగం ప్రహరి గోడ లేదు. దీంతో కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు డబ్బాలను ఏర్పాటు చేసుకున్నారు .ఆఫీస్ కనిపించకపోవడంతో మండల కార్యదర్శి తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం ప్రకారం 2018 సెక్షన్ 90 114 ప్రకారం నోటీసులను గత నెలలో జారీ చేశారు. జీవో ఎంఎస్ జీవో ఎంఎస్ నెంబర్ ప్రకారం 67 ఎంపీడీవో ఆఫీస్ లేక నెంబర్ 1/133 2024 ప్రకారం జారీ చేశారు. ఇటు అధికారులు అటు డబ్బా యజమానులు పట్టించుకోకపోవడంతో రోజురోజుకు ప్రభుత్వ కార్యాలయం ప్రైవేటు వ్యక్తుల పరం కావస్తుందన్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వానికి ఇచ్చిన స్థలం సర్వే చేసి ప్రహరీ గోడ చుట్టూ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానికులు కోరారు.

## ఉత్సాహంగా కరాటే బెల్టు గ్రేడింగ్ పరీక్షలు



**నవ తెలంగాణ-మహబూబ్ నగర్**

కరాటే మార్షల్ ఆర్ట్స్ ను నిరంతరం ప్రాక్టీస్ చేయడం వల్ల శారీరకంగా, మానసికంగా ఫిట్ గా ఉండొచ్చని జీకే మాస్టర్ షాట్ కాన్ కరాటే ఇండియా ఫౌండర్ జి. క్రిష్ణయ్య అన్నారు.జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాల ఆవరణలో ఆదివారం జీకే షోటోకాన్ సీనియర్ మాస్టర్లు శివకుమార్, సత్యనారాయణ ఆధ్వర్యంలో విద్యార్థులకు కరాటే బెల్టు గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించారు.జీకే మాస్టర్ షోటోకాన్ ఫౌండర్ జి.క్రిష్ణయ్య బెల్టు గ్రేడింగ్ పరీక్షలకు చీఫ్ ఎగ్జామినర్‌గా వ్యవహరించారు.జీకే షోటోకాన్ కరాటే డూ ఇండియా ఆధ్వర్యంలో విద్యార్థులకు కరాటే మార్షల్ ఆర్ట్ లో శిక్షణ అందజేస్తున్నట్లు తెలిపారు. జీకే షోటోకాన్ విద్యార్థులు జాతీయస్థాయిల్లో పతకాలు సాధిస్తున్నట్లు తెలిపారు. సీనియర్ మాస్టర్ శివకుమార్ మాట్లాడుతూ బెల్టు గ్రేడింగ్ పరీక్షలో 20 మంది విద్యార్థులు ఎల్లో, నలుగురు విద్యార్థులు డబుల్ ప్రమోషన్ ఆరెంజ్ బెల్ట్ లు, పర్ష బ్లాక్ బెల్ట్ సాధించినట్లు తెలిపారు.కార్యక్రమంలో మాస్టర్లు శివకుమార్, సత్యనారాయణ,పవన్, కళ్యాణ్, రిష్విత్ తదితరులు పాల్గొన్నారు

## మైనారిటీ యువతను ఆదుకోవాలి

- మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ కు విజ్ఞప్తి చేసిన ఆల్ మేవా



**నవ తెలంగాణ- మహబూబ్ నగర్**

తెలంగాణ రాష్ట్రంలోని మైనార్టీ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కోసం బ్యాంకులతో లింకేజీ లేకుండా 100శాతం సబ్సిడీ రుణాలు అందజేసి ఆదుకో వాలని ఆల్ మేవా రాష్ట్ర అధ్యక్షులు షేక్ ఫారూఖ్ హుస్సేన్ కోరారు. రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా నియామకమైన ఒబేదుల్ల కొత్వాల్ ను ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కొత్వాల్ ను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ముస్లిం యువత. సరియైన ఆర్థిక సహకారం లేక తీవ్ర ఇబ్బందుల్లో ఉందన్నారు. వారికి మైనార్టీ కార్పొరేషన్ ద్వారా. విరివిగా రుణాలు ఇచ్చిఆర్థిక చేయూత ద్వారా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. అందుకు ఓబేదుల్లా కొత్వాల్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్ మేవా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఫరూక్ హుస్సేన్ , ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎస్ ఏ వహీద్ షా, కోశాధికారి ఎండీ రషీద్, జిల్లా అధ్యక్షుడు ముహమ్మద్ అలీ, ప్రధాన కార్యదర్శి ముహమ్మద్ అయ్యుబ్, యూసఫ్ బిన్ నాసార్ , ముహమ్మద్ హకీమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించండి

- రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు పట్టణ అధ్యక్షుడు బాబుమియా విజ్ఞప్తి

**నవతెలంగాణ-మహబూబ్ నగర్**



ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పట్టణ ఐఎన్టీయూసీ ఆటో యూనియన్ అధ్యక్షుడు షేక్ బాబుమియా ఆదివారం జిల్లా కేంద్రానికి వచ్చిన రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఆటో కార్మికులు చాలీ చాలని ఆదాయంతో ఇబ్బం దులు పడుతూ కుటుం బాన్ని పోషిస్తున్నారని మంత్రికి తెలిపారు. ఆటో కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రభుత్వ పథ కాలను వర్తింపజేయాలన్నారు. కార్మికులకు హెల్త్ కార్డు లు మంజూరు చేయాలని కోరారు. అదే విధంగా ప్రతి ఆటో కార్మికుడికి ప్రభుత్వం తరపున ఏడాదికి రూ.12వేల ఆర్థికసాయం అందజేయాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు.

# పాలమూరులో కానరాని ఆవాజ్‌యోజన

**సొంతింటి కల నెరవేర్చడం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఆవాజ్‌యోజన పథకాన్ని తీసుకొచ్చింది. మారు మూల గ్రామాలు, ఎజెన్సీ ప్రాంతాలలో నివసిస్తున్న పేదలు గూడు లేక ఇబ్బందులు పడరాదనేది ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. జాగా ఉంటే కేంద్రం నిధులు ఇస్తుందని చెప్పారు. 2015లో ప్రధానిమోడి ఆవాజ్‌యోజన పథకాన్ని ప్రకటించారు. ప్రకటన చేసి 8 ఏళ్లవుతున్నా... నేటికి ఒక్క ఇల్లయినా... నిర్మాణం చేయలేదు. దీంతో ఉమ్మడి జిల్లాలో లక్షలాది మంది పూరిగుడిసెల్లోనే జీవనం సాగిస్తున్నారు.**



**నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి**

2022 చివరి నాటికి ప్రతి పేదోడికి సొంతింటి కల సాకారం చేస్తామని హామీ ఇచ్చారు. నిరుపేదలంతా ఈపతకానికి అర్హులేనని చెప్పింది. ఇల్లు లేనివారు, శిథిలావస్థలో ఉన్న వారికి దివ్యాంగులకు ఈపథకాన్ని వర్తింప చేస్తూ...2016 పతకాన్ని విస్తృత పరిచారు.2.67 లక్షల వడ్డీ రాయి తీతోనూ... ఇల్లు నిర్మించుకోవచ్చని చెప్పారు. అయితే కేంద్ర ప్రభుత్వ అంచనాలు ప్రణాళికలు బాగానే ఉన్నాయి. వీటిని అమలు చేయడంలోనూ... వైఫల్యం చెందుతున్నారు.ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఎస్సీ,ఎస్టీ, బీసీలు 5.40 లక్షల మంది సొంతిళ్లు లేనివారు ఉన్నారు. ముఖ్యంగా దళితులు, గిరిజనులు, చెంచులు పూరిగుడిసెలు, కాశ గడ్డితో వేసుకున్న పాకల్లో నివసిస్తున్నారు. కేంద్రం యోచిస్తున్న ఆవాజ్ యోజన పథకం అమలవుతే... లక్షలాది మంది సొంతి ంటి కల నెరవేరుతోంది. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత బిజేపి అనేక వాగ్దానాలు చేసింది. ఏటా కోటి ఉద్యో గాలు ఇస్తామన్నారు. నల్లధనం వెలికి తీసి ప్రతి భారతీయుని ఖాతాలో రూ. 15 లక్షలు వేస్తామని చెప్పారు. ప్రజలను ఆర్థికంగా ఎదిగించడానికి చేయాల్సిన కృషి చేస్తామని హామీ ఇచ్చారు. వీటితో పాటు ప్రధానమంత్రి ఆవాజ్ యోజన ద్వారా 2022 నాటికి ప్రతి పేదోడికి సొంతింటి కల నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. వీటిలో ఏ ఒక్క హామీ నెరవేర లేదు.



**ఆవాసాలు లేని వారు ఐదు లక్షలు**

ఉమ్మడి జిల్లాలో దళిత గిరిజనులు ఎజెన్సీలో నివసిస్తున్న వారికి సొంతిళ్లు లేవు. ముఖ్యంగా నల్లమల ఎజెన్సీలో 70 చెంచు పెంటల్లో 7వేల మంది నివసిస్తున్నారు. వీరిలో ఎవ్వరికీ సొంత ఇల్లు లేవు. వీరంతా కాశ, అడవి ఆకలతో తయారు చేసుకున్న గుడిసెల్లో ఉంటున్నారు.అమ్రబాద్ మండలం అప్పాపూర్ పెంటలో 23 గుడిసెలు ఉన్నాయి. ఒక్కరికైనా పక్కా ఇల్లు నిర్మాణం చేయలేదు.లక్ష్మిపల్లి, నార్లపూర్, సార్లపల్లి పెంటల్లోనూ.. ఇదే పరిస్థితి నెలకొంది. గిరిజనులయిన లంబాడీలు, ఎరుకల వారి పరిస్థితి ఇలాగే ఉంది. వీరిలో ఎవరికి సొంతంటి కల నెరవేర ఏదు. కద్తాల మండల పరిధిలోని చెంచుపెంటలో బాయమ్మ చెంచు మహిళకు సొంత ఇల్లు లేక బట్టలతో తయారు చేసుకున్న పూరిగుడెసెలో ఉంటున్నారు. ఇది చూసిన ప్రముఖ ఎన్ఆర్ఐ ఆమెకు పక్కా ఇంటి నిర్మాణం సహాయ సహకారాలు అందజేశారు. ఇటువంటి కుటుంబాలు అనేకం ఉన్నాయి. నారాయణపేట, మక్తల్, కోస్గి మండలాల పరిధిలో పెంకు, రాతి, కాశతో తయారు చేసిన ఇంట్లోనే ఉంటున్నారు. కేంద్రం స్పందించి వెంటనేయ పేదలకు ఇంటి కల నెరవేరేలా చర్యలు తీసుకోవాలని పలు పార్టీలు నాయకులు కోరుతున్నారు.

### 8 ఏళ్లుగా నిర్మాణానికి నోచుకోని ఇల్లు

- చెంచులు , దళిత గిరిజనులు నోచుకొని కేంద్ర సంక్షేమ పథకాలు
- ఏడు దశాబ్ధాల కాలంలోనూ.... పేదలకు అందని రాజ్యాంగ ఫలాలు
- పెంకు, రాతి, కాశతో తయారు చేసిన ఇంట్లోనే ఉంటున్నాం
- గృహ నిర్మాణం కోసం రాష్ట్రం రూ. 5 లక్షలు, కేంద్రం 10 లక్షలు ఇవ్వాలి : వనపర్తి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి, ఎండి జబ్బార్

### కేంద్ర ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి



కేంద్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ నెరవేర్చలేదు.ముఖ్యంగా సొంతింటి కోసం మూడు లక్షలు ఖర్చు చేస్తామన్నారు. 2022 చివరిలోగా ప్రతి ఒక్కరికి సొంతి ఇల్లు ఉండేలా చూస్తామన్నారు. ఇప్పటికైనా ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి. లేనిచో ప్రజలు తగిన బద్ధి చెబుతారు.

సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి,
ఐక్యత పౌండేషన్ చైర్మన్

### బిజేపి పేదలకు ఇచ్చిన హామీ నెరవేర్చాలి



కేంద్రంలో అధి కారంలో ఉన్న బీజేపీ పేదలకు ఇచ్చిన హామీ నెరవేర్చాలి. కేంద్రం 10 లక్షలు, రాష్ట్రం 5 లక్షలు ఇచ్చి పేదలకు ఇల్లు నిర్మించి ఇవ్వాలి. ముఖ్యంగా ఉమ్మడి జిల్లాలో 5 లక్షల మందికి సొంతిల్లు లేదు. బడ్జెట్‌లో నిధులు కెటాయించినా ఆ స్థాయిలో ఇల్లును నిర్మాణం చేయడం లేదు. ప్రభుత్వం వెంటనే సొంతింటి కల నెరవేర్చడానికి కృషి చేయాలి. లేనిచో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారు.

ఎండి జబ్బార్,
సీపీఐ(ఎం)
జిల్లా కార్యదర్శి, వనపర్తి

# స్టార్ హోటల్‌లో కల్లు బార్లు తెరుస్తాం

పనిచేసిన అనుభవం కాంగ్రెస్ పార్టీ సిడబ్ల్యుసి

**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ - రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**

- టీఆర్ఎస్ పాలనలో కృష్ణా నది పరివాహక ప్రాంతం ఎడారి
- కాంగ్రెస్ పాలనలో పేదల సంక్షేమానికి స్వర్ణ యుగం
- ట్యాంక్ బండ్ల పై సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి శంకుస్థాపన
- భారీ మెజారిటీతో వంశీని గెలిపిస్తాం...ఎమ్మెల్యేలు



**నవ తెలంగాణ మహబూబ్ నగర్**

రాష్ట్రవ్యాప్తంగా గీతా కార్మికులకు ఉపాధితో పాటు సహజ సిద్ధమైన కల్లుకు మాడ్రన్ గుర్తింపు తెచ్చే విధంగా స్టార్ హోటల్లో బార్లు తెరుస్తామని మంత్రులు జూపల్లి కృష్ణారావు పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని వీఎస్ఎస్ గార్డెన్ లో గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాగరాజ్ గౌడ్ అధ్యక్షతన ఉమ్మడి మహబూగర్ జిల్లా గౌడ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ఆనాటి రోజులలోని ఎంతో ధైర్యశాలి సర్వాయి పాపన్న గౌడ్ నిజాం నవాబులపై తిరుగుబడి గోల్కొండ కోటపై జెండా ఎగరేసిన చరిత్ర గౌడ కులస్తులకు ఉందని తెలిపారు. గత పది బి ఆర్ ఎస్ పాలనలో గౌడ కులస్తుల అభివృద్ధి పూర్తిగా కుంటూ పడిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మొదలుకొని పట్టణాల్లో వరకు కల్తీ లేని కళ్ళు దుకాణాలను మూసివేసి ఉపాధికి అన్యాయం చేశారని వారు ఆరోపించారు. నిరంకుశ బీఆర్ఎస్ పాలన ఓడించడంలో గౌడ కులస్తుల పాత్ర ఎంతో ఉందని మా కాంగ్రెస్ పాలనలో గీతా వనాలు పెంచి కళ్ళు వృత్తికి గుర్తింపు తెస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో చర్చ జరుగుతుందని అవసరమైతే స్టార్ హెూటల్ లో కళ్ళు బార్లు తెరుస్తామని హామీ ఇచ్చారు. నీరాకు మార్కెట్ సౌకర్యం కల్పిస్తామని తెలిపారు.గత కాంగ్రెస్ పాలనలోని జీవో ఇచ్చి ఐదు ఎకరాలలో గీత వనాలు పెంచాలని ఉన్న గత టిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించు కోలేదన్నారు. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో గౌడ కులస్తుల సమస్యలు ఏ మూలకు ఉన్న పరిష్కరించేందుకు ఒక్క అడుగు ముందు ఉంటానని వచ్చే వారంలోని రాష్ట్ర రాజధాని ట్యాంక్‌బండ్ పై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులు మీదుగా సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి శంకుస్థాపన చేస్తానని తెలిపారు. గత పది సంవత్సరాల నియంతృత ప్రగతి భవన్ పాలనకు విముక్తి పలికి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో ఎంతో కృషిచేసిన బిసి వర్గాలకు అన్ని రకాల సంక్షేమ పథకాలను ముందుకు తెస్తున్నామన్నారు.నేను బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత లెక్కలు చూస్తే బీసీ సంక్షేమానికి వెయ్యి కోట్లు కేటాయించినట్లు, ఖర్చులో మాత్రం 1000 రూపాయలు కూడా కనిపించలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 90 రోజులలోనే మహిళల కోసం ఉచిత ఆర్టీసీ ప్రయాణం, ఆరోగ్య శ్రీ కింద పది లక్షల పెంపు, 500 గ్యాస్ పంపిణీ, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు పథకాలను ఇప్పటికే అమలు చేశామని తెలిపారు.మార్చి 11వ తేదీన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శంకుస్థాపన చేస్తున్నారని తెలిపారు. 90 రోజులలోనే 32 వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామని,11వేలతో మెగా డీఎస్సీ గ్రూప్ 2 నోటిఫికేషన్ ఇప్పటికే ఇచ్చామన్నారు. జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవం వరకు రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని తెలిపారు. కెసిఆర్ ఏడు లక్షల కోట్లు అప్పు చేసి పోయిన ఇప్పటివరకు సంక్షేమ పథకాలు ఆపలేదన్నారు. దేశాన్ని పాలిస్తున్న బిజెపి ప్రభుత్వం ఏ చిన్న అవకాశం దొరికిన తెలంగాణ రాష్ట్రాన్ని అల్లా కొల్లలం చేసేందుకు కుట్ర జరుగుతున్నాయని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు వారికి అవకాశం ఇవ్వొద్దని విజ్ఞప్తి చేశారు. విద్యార్థి దశ నుంచి అంచలంచలుగా ఎదుగుతూ మాజీ ఎమ్మెల్యేగా మెంబర్గా ఉన్న చల్లా వంశీ చందర్ రెడ్డి ని మహబూబ్ నగర్ పార్లమెంట్ నుండి అత్యధిక మెజార్టీతో గెలిపించే బాధ్యత గౌడ సోదరులు తీసుకోవాలని వారు తెలిపారు. అనంతరం మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి వంశీ చందర్ రెడ్డి మాట్లాడుతూ నేను ఎమ్మెల్యేగా పని చేసినప్పుడే బీసీలు వారి కష్ట సుఖాలపై అసెంబ్లీలో అనేక సందర్భాలు ప్రస్తావించానని వారికోసం పనిచేశానని తెలిపారు.వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో నాకు అవకాశం కల్పించాలని మీకోసం నిరంతరం అందు బాటులో ఉంటూ అన్ని వర్గాలను కలుపుకొని ఈ పార్లమెంట్ నియోజకవర్గంలో ఉన్న ఏడు మంది శాసన సభ్యులతో కలిసి అభివృద్ధి కోసం ముఖ్య మంత్రితో పని చేస్తానని తెలిపారు. మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి ,దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ,మక్తల్ ఎమ్మెల్యే వాటి శ్రీహరి ,రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్ ,రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవసేన రెడ్డి మాట్లాడుతూ ఎంతో స్వామీయుడు ప్రజల కోసం నిరంతరం కష్టపడి పనిచేసే మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని ఆ బాధ్యత తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ , సోదరులు వచ్చారు.

## భూ పరిష్కారం కోసం ఎదురుచూపులు...!



**నవతెలంగాణ- ఆత్మకూరు**

ఆత్మకూరు పట్టణానికి చెందిన ఐదుగురు అన్నదమ్ములు శివాజీ, నారాయణ జి, కిషన్ జి ,వెంకటనారాయణ జి ,ఆత్మకూరు శివారులోని సర్వేనెంబర్ 140,141 ,నందు దాదాపు అందరికీ కలిపి 60 గుంటల భూమి గత ధరణి ఫోర్టల్ వచ్చిన తర్వాత ఆర్ఓ,ఆర్, పాస్‌బుక్ గాని రావడం లేదన్నారు.ఈ విషయంపై అనేకసార్లు జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేసిన పరిష్కారం చేయలేదన్నారు. ఇటువంటి 1998లో కొనుగోలు చేయడం జరిగిందన్నారు.ప్రభుత్వ భూమిగా నమోదైనదని గుర్తుచేశారు. ఆత్మకూరు మండల పరిధిలోని రేచింతల గ్రామా నికి చెందిన వెంకటేశ్వర రెడ్డి తండ్రి రామిరెడ్డి ఆయన సొంత భూమి ఆత్మ కూరు పట్టణ శివారులో గల భూమి తన సొంత భూమిలో 12 గంటలకు ప్రభు త్వ భూమిగా తప్పుగా నమోదైయిందన్నారు. ఈవిషయంపై అనేక నెల లుగా దరఖాస్తు చేశారన్నారు. కావున ఇప్పుడైనా పరిష్కారం చేయాలని కోరారు.

## ఢిల్లీ రైతు ఉద్యమానికి మద్దతు

- రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**నవతెలంగాణ- పాన్‌గల్**

ఢిల్లీలో రైతులు చేస్తున్న ఉద్యమాన్ని మద్దతు ఇస్తున్నామని రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బాల్ రెడ్డి, పరమేశ్వర చారి అన్నారు. తెలంగాణ రైతు సంఘం తెల్ల రాళ్లపల్లి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి రైతు సంఘం సభ్యత్వం నమోదు చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బాల్ రెడ్డి, పరమేశ్వర చారి మాట్లాడుతూ ఢిల్లీలో ఎన్నో రోజుల నుండి రైతులకు రాతపూర్వకమైన హామీ ఇచ్చిన, కేంద్ర బీజేపీ ప్రభుత్వం అమలు చేయకుండా ఢిల్లీలో రైతులు చేస్తున్న ఉద్యమాన్ని లాఠీలతో అనుచివేస్తూ ఇద్దరు రైతుల మరణానికి కారణమైన బిజెపి ప్రభుత్వాన్ని వచ్చే లోకసభ ఎన్నికల్లో ఓడించాలని వారు డిమాండ్ చేశారు. పార్లమెంటులో కనీస మద్దతు ధరల చట్టం ఏర్పాటు చేయాలని అన్నారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా గ్రామాలలో నీరు అందకపోవడంతో మామిడి తోటలు, ఇతర పంటలు ఎండిపోవడం జరుగుతుందన్నారు. కాబట్టి మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించి కాల్వలకు నీరు అందించాలని వారు రైతుల పక్షాన కోరారు.జూరాల కరువు కింద ఉన్న రైతులు కూడా ఇబ్బందులు పడుతున్నారు కాబట్టి జూరాల కాల్వ కూడా వదలని కోరారు.గతంలో పంట నష్టపోయిన వారికి నష్టపోయిన చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు జమ్మలయ్య,నాయకులు భీమయ్య,శివుడు,సాయిలు,శేఖర్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
వనపర్తి
2
సోమవారం | మార్చి 04, 2024 | www.navatelangana.com

## ఘనంగా గౌడ సమ్మేళనం



నవతెలంగాణ - ఆత్మకూరు

తెలంగాణ గౌడ సంఘం సమ్మేళనం మహబూబ్నగర్ పట్టణంలోని గౌడ సంఘం ఆత్మీయ సమ్మేళన సమావేశం ఘనంగా నిర్వహించామని రాష్ట్ర గౌడ సంఘ అధ్యక్షులు కేసిం నాగరాజ్ గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గౌడ కులస్తులు ఆర్థికంగా పెంపొందినందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకో వాలని ఆయన విజ్ఞప్తి చేశారు, అదేవిధంగా మరణించిన వారికి ఎక్స్ గ్రెసియ పెంచాలని ఆయన కోరారు.కార్యక్రమంలో. రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ ,జూపల్లి కృష్ణారావు, సీడబ్ల్యుసీ ప్రత్యేక ఆహ్వానితులు వంశీచంద్రారెడ్డి, మైనార్టీ కార్పొరేషన్, ఆత్మకూరు మండల అధ్యక్షులు పరమేష్ ,పట్టణ అధ్యక్షులు నల్గొండ శ్రీనివాసులు ,మాజీ అధ్యక్షులు రహమతుల్లా,అమరచింత పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్, నాయకులు వంశీ, ట్యాంక్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## మహాసభకు తరలిన నాయకులు

నవతెలంగాణ -ఆత్మకూరు



ఆత్మకూరు ,అమరచింత మండల పరిధిలోని వివిధ పార్టీ నాయకులు ఖమ్మంలో జరుగుతున్న మహాసభకు ఆది వారం తరలి వెళ్లారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ ఖమ్మం పట్టణం లో భారీ ర్యాలీ అనం తరం మహాసభ ఉంటాయన్నారు. కార్యక్రమానికి బయ లు దేరుతున్నట్లు వారు పేర్కొన్నారు. కార్యక్ర మంలో సి.రాజు ,జీవరత్నం ,వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు

## పేదరికంతో ఇబ్బందులను ఎదుర్కొంది..

- కోటకొండ మంజులకు సన్మానం



నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండలంలోని అజ్జకొల్లు గ్రామానికి చెందిన కోటకొండ మంజుల రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన గురుకుల ఉద్యోగ ఫలితాలలో ఫిజికల్ డైరెక్టర్ గా ఉద్యోగం సంపాదించినట్లు కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్రాములు తెలిపారు.ఆదివారం ఆమె ఇంటికి వెళ్ళి కేవీపీఎస్ నాయకులు ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు.కోటకొండ వెంకటయ్య,లక్ష్మీల కుమార్తె మంజుల ఐదవ తరగతి నుంచి డిగ్రీ వరకు గురుకులంలో చదువుకోన్నారు.బీఈడి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పూర్తి చేసిందన్నారు.చదువుతూ గురుకుల ఉద్యోగం పొందడం ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.పేదరికంతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న మంజుల ఆమె ఉద్యోగ నిర్వహణలో అన్ని వర్గాల విద్యార్థులను ఉన్నత స్థానంలో తీర్చిదిదేలా కృషి చేసిందన్నారు. తల్లిదండ్రులకు, అజ్జకొలు గ్రామానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో పీఎస్ఎం జిల్లా నాయకులు వెంకటేష్,ఎన్పిఆర్డి జిల్లా నాయకులు చెన్నయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు చిరంజీవి,మన్యం, మన్నెం,తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై అవగాహన



నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు మండల పరిధిలోని మోట్లపల్లి గ్రామంలో ఆదివారం ఆత్మకూరు పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో గ్రామస్తులకు వివిధ విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్న పిల్లలు అతిగా మొబైల్ ఫోన్లు వాడకం చేయవద్దన్నారు.బాల్య వివాహాలు చేయరాదని ,మైనర్లు డ్రైవింగ్ చేయకూడదన్నారు.మహిళలపై లైంగిక వేధింపులకు గురి చేయవద్దని,అంటరానితనం నిర్మూలన ,వరకట్నం వేధింపులు, గృహహింస , మద్యం సేవించి వాహనాలు నడుపరాదన్నారు. కార్యక్రమంలో ఆత్మకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ శివకుమార్, ఎస్ఐ నరేందర్, సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజవల్లి దర్గా ఉర్సు



నవతెలంగాణ - ఆత్మకూరు

అమరచింత మండల కేంద్రంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న సయ్యద్ రాజవల్లి దర్గా ఉత్సవాలు ఆదివారం ముగిశాయి. కార్యక్రమానికి టీఆర్ఎస్ నాయకులు దేవర మల్లప్ప, ఆల్ ఇండియా కృష్ణ మహేష్ ప్రజాసేన జాతీయ అధ్యక్షులు ఖాదర్ ఘోరీ హాజరయ్యారు. ఈ సందర్భంగా అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దర్గా కమిటీ వారికి పట్టణపుర ప్రముఖులకు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి సంవత్సరం ఈ దర్గా ఉత్సవాలు అన్నదానం చేయడం చాలా సంతోషంగా ఉందని ,ఇదివరకు దాదాపు చాలా సంవత్సరాల నుండి చేస్తున్నామని అదేవిధంగా జీవితాంతం అన్నదానం, చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా దర్గా ప్రహరీ నిర్మాణానికి తమ వంతు సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ సభ్యులు., సయ్యద్ ఖాసిం, ఖాజా హుస్సేన్, ఎండి రఫీ, మోసిన్, రఫీ, ఇంతియాజ్,నీసార్, తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీలకు మహర్దశ..!

- సొంత భవనాలు నిర్మాణానికి ప్రభుత్వ దృష్టి
- 20 ఏళ్ల నుండి ఎదురుచూపులు..!
- ప్రభుత్వాలు ,పాలకులు మారని దుస్థితి..!




నవతెలంగాణ- ఆత్మకూరు

. ఆత్మకూర్ ప్రాజెక్టు పరిధిలో 6 సెక్టర్లు గలవు 1)అమరచింత సెక్టార్ నందు 29 కేంద్రాలు,2) అమడబాకుల సెక్టర్ నందు 29 కేంద్రాలు,3) ఆత్మకూరు సెక్టార్ నందు 18 కేంద్రాలు, 4) కొత్తకోట సెక్టర్ నందు 29 కేంద్రాలు,5) మదనాపురం సెక్టర్ నందు 28 కేంద్రాలు, త్రిపుడం పల్లి సెక్టర్ నందు 18 కేంద్రాలు, ఇలా మొత్తం ఆత్మకూరు ప్రాజెక్టు పనులు 151 అంగన్వాడి కేంద్రాలు నిర్వహణ కొనసాగుతున్నది. కేంద్ర, రాష్ట్ర సంయుక్త సహాయ సహకారంతో నిర్వహిస్తున్న. ప్రాజెక్టు మహిళా శిశు సంక్షేమ ద్వారా నిర్వహణ కొనసాగు తున్నది. నర్సరీ ప్రైవేటు పాఠశాలతో తగ్గుతున్న , విద్యార్థుల సంఖ్య ప్రైవేటు పాఠశాలలో కిడ్స్ పాఠశాలలు, నర్సరీ యూకేజీ, ఎల్కేజీ వంటి తరగతులతో ప్రైవేటు పాఠశాలలు నిర్వహిస్తుండడం వలన చిన్న పిల్లల తల్లిదండ్రులు వాటిపై ఎక్కువ మోజుతో చేర్పించడం వలన అంగన్వాడీ కేంద్రాలలో విద్యార్థుల సంఖ్య తగ్గుతున్నది. సొంత భవనాలు లేక తప్పని తిప్పలు.అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలు లేక తిప్పలు తప్పడం లేదుజ్ గ్రామీణ ప్రాంతాలలో అయితే కనీసం కిరాయి గదులు కూడా దొరకటం లేక ఇబ్బందులు తప్పడం లేదని అంగన్వాడి సిబ్బంది ఆవేదన వ్యక్తప రుస్తున్నారు.వివిధ కమ్యూ నిటీ ప్రభుత్వ భవనాలను నిర్వహిస్తున్న వాటి నిర్వాహకులు వివిధ కారణాలతో చెప్పి ఖాళీ చేయిస్తున్న సందర్భంలో ఒక ప్రాంతంలో వచ్చే వరకు ప్రాంతానికి వెళ్ళవలసిన దుస్థితి ,దీనితో సరుకులు తీసుకుపోవడం, విద్యార్థుల అలవాటు చేయడం కష్టంగా మారింది. పట్టణ ప్రాంతాలలో కిరాయికి నిర్వహిస్తున్న సకాలంలో కిరాయి చెల్లించక పోవడంతో ఇంటి యజమానులు వివిధ సందర్భాలలో ఖాళీ చేయమని సూచించారు.అదేవిధంగా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించాలని సూచించింది. అయితే చాలా గ్రామాలలో గదుల కొరత ఉన్న ప్రాంతాలలో నిర్వహణ కొనసాగడం లేదు, గదిలో ఉన్న దగ్గర అంగన్వాడి కేంద్రాలు నిర్వహిస్తున్నారు. అదేవిధంగా మరికొన్ని ప్రాంతాలలో ప్రభుత్వ ఉపాధ్యాయులు నిర్వహణకు సానుకూలంగా సుముకత వ్యక్తం చేయడం లేదు, నేటి పిల్లలే రేపటి భావి భారత పౌరులను, అలాగే చిన్నపిల్లలు విద్యను అభ్యసించే అంగన్వాడి కేంద్రాలు , పాఠశాలలకు మాతృ సంస్థలుగా భావించాలి, అంగన్వాడి కేంద్రాలు ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించాలి, అట్టి విషయం కొందరు ఉపాధ్యాయులు నిరాశక్తి వ్యక్తపరుస్తున్నారు, దీనితో అంగన్వాడి కేంద్రం నిర్వహనకు తిప్పలు తప్పడం లేదు.

గతంలో ప్రతిపాదనలు దిక్కులేదు.గతంలో కొన్ని గ్రామపంచాయతీలు ప్రభుత్వ భూములలో స్థలాలు కేటాయించి భావన నిర్మాణాలకు ప్రభుత్వం ప్రతిపాదన పంపిన వాటి ఆచరణకు నోచుకోలేదు, గత ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో నడిచే పథకాలపై పెద్దగా పట్టించుకోలేదని విమర్శలు వచ్చాయి.

భవనాల నిర్మాణాలకు సమస్యలు., ప్రస్తుతం అంగన్వాడీ భవనాలు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టింది ,అయితే గ్రామ, పట్టణ నాలలో స్థలం కొరత వచ్చే అవకాశం ఉంది ,ప్రభుత్వ పాఠశాలలో స్థలం ఉన్నట్లయితే ఇబ్బంది లేదు, కానీ ఇతర ప్రాంతాలు అయితే ఎవరైనా దాతలు ఇచ్చినచో కట్టే స్థలం జన ఆవాసాలకు దగ్గరగా ఉన్నట్లయితే ఉపయోగకరంగా ఉంటుంది, దూరంగా ఉన్నట్లయితే అక్కడ నిర్మించినట్లయితే పెద్దగా ప్రయోజనం లేదు కావున పాఠశాల సమీపంలో నిర్మిస్తే భవనాలకు సాధికారిత చేకూర్చే అవకాశం ఉంది. కావున పాఠశాల సమీపలోని ఉపయోగకరంగా ఉంటుందని పలువురు ఆశాభావం వ్యక్తపరుస్తున్నారు.

**ఆత్మకూరు మండల పరిధిలో దాదాపు 20 ఏళ్ల క్రితం ఐసిడిఎస్ ప్రాజెక్టు ప్రారంభమైనది .అప్పటి మాజీ శాసనసభ్యులు కీర్తిశేషులు కొత్తకోట దయాకర్ రెడ్డి శాసనసభ్యులుగా ఉన్న కాలంలో ప్రారంభమైనవి. అప్పటినుండి ఇప్పటివరకు 20 ఏళ్ళు పూర్తి అయినది. గర్భిణీలు, బాలికలకు,పుట్టిన పిల్లలను ఐదు సంవత్సరాల లోపు పిల్లలను సంక్షేమాలను అభివృద్ధి పరచడం కోసం ఏర్పాటు చేసిన ఇట్టి ప్రాజెక్టు ఆత్మకూరుమండల పరిధిలో 35 అంగన్వాడీ కేంద్రాలు ఉండగా, వాటిలో కేవలం ఏడింటికి మాత్రమే సొంత భవనాలు ఉండడం సూచనీయం. మిగతా భవనాలు సామూహిక భవనాలు ,ప్రభుత్వ పాఠశాలలో నిర్వహణ కొనసాగుతున్నది**

## జి శ్రీనివాసులు ట్రస్ట్ పై ఆరోపణలు అవాస్తవం : సీపీఐ(ఎం)



నవతెలంగాణ- ఆత్మకూర్

జి శ్రీనివాసులు ట్రస్ట్ పై ఆరోపణలు అవాస్తవమని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి జీఎస్ గోపి అన్నారు. అమర చింత మున్సిపల్ లో సీపీఐ(ఎం) భూ ఆక్రమణకు పాల్పడిందని ఆరోపణల నేపథ్యంలో ఆదివారం అమరచింత లోని సీపీఐ(ఎం)కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి జీఎస్ గోపి. జిల్లా నాయకులు ,వెంకటేష్ ,రాజు మండల నాయకులు అజయ్ శ్యాంసుందర్.రఘు మాట్లాడుతూ2003లో గ్రామపంచాయతీ సర్పంచ్ తరపున అన్ని రకాల పర్మిషన్లు జి శ్రీనివాసులు ట్రస్ట్‌కు తీసుకోవడం జరిగిందన్నారు. కావాలనే కొంతమంది సోషల్ మీడియాలో సీపీఐ(ఎం) పై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. జి శ్రీనివాసులు ట్రస్ట్ పేరుతో కరోనా కాలంలో అనేక రకాల సేవా కార్యక్రమాలను చేపట్టామని వివరించారు. సీపీఐ(ఎం) పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా అనేక జిల్లా మండల కేంద్రా లలో అమరవీరుల పేరుతో ట్రస్టులను ఏర్పాటు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మాజీ ముఖ్యమంత్రి ఎన్.టి.ఆర్ కాలంలోనే హైదరాబాద్లోని సుందరయ్య విజ్ఞాన.కేంద్రం లాంటి ట్రస్ట్ కొనసాగుతున్నదని వివరించారు. ఇదే విధంగా అనేక చోట్ల ట్రస్ట్ లను ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలను సీపీఐ(ఎం) కృషి చేస్తున్నదని అన్నారు. అన్ని రకాల అనుమతులు పొందాకే ట్రస్ట్ కు ఏర్పాటుకు శ్రీకారం చుట్టామని, ట్రస్ట్ స్థలం విషయంలో అపోహలు ఎవరు నమ్మవద్దని సీపీఐ(ఎం) నాయకులు తెలిపారు. కేవల 5గుంటల స్థలం మాత్రమే ట్రస్ట్ కు ఇచ్చారని గుర్తు చేశారు. మిగిలిన ఖాళీ ప్రదేశంలో సామాజిక మరుగుదొడ్లు బుడకలి వాళ్లకు కమ్యూనిటీ భవన .నిర్మాణం కోసం కేటాయించారన్నారు. సీపీఐ(ఎం) ప్రజల పక్షాన ఉండి నిరంతరం పోరాడు తున్నదన్నారు. అటువంటి కమ్యూనిస్టు పార్టీ అన్యాయంగా భూములు ఆక్రమిం చిందని అనడం సరైనది కాదన్నారు. దీనిని ప్రతి ఒక్కరు ఖండించాలని పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) ఎదుగుదలను ఓర్వలేక మరియు కొంతమంది వ్యక్తులు రోజువారీగా సోషల్ మీడియాలో విష ప్రచారం చేస్తున్నారన్నారు. ఈ లాంటి ప్రచారాలను చేయటం మానుకోవాలని హితవు పలికారు. సీపీఐ(ఎం) రాష్ట్ర జిల్లా కమిటీ సూచనల మేరకు. ట్రస్ట్ ను ప్రభుత్వనిబంధన ల మేరకు జరిగిందని వివరించారు.

## కాంగ్రెస్ క్రమశిక్షణను కాపాడండి

- కాంగ్రెస్ లోకి అడ్డగోలు జాయినింగ్ లను ప్రోత్సహించారాదు
- విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ శ్రేణులు




నవ తెలంగాణ- పెబ్బేరు

కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణను కాపాడాలని మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్ అన్నారు. ఆదివారం పెబ్బేరు ప్రెస్ క్లబ్ కాంగ్రెస్ శ్రేణులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు ఎన్నికైన మాజీ మంత్రి డాక్టర్ జి.చిన్నారెడ్డికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ మా పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ తరఫున చిన్న విన్నపము చేస్తున్నట్లు చెప్పారు.10సంవత్సరాలు తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ గా అధికారం లేక గత 2నెలల క్రితం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కొలువుదీరిన ప్రభుత్వం లో వనపర్తి లో జరుగుతున్న పరిణామాలు గమనిస్తే ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులుగా చిన్నారెడ్డి అయ్యారని తెలిపారు. ఎన్నో కేసులను, అవమానలను భరించి కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొచ్చిన, మాలాంటి కార్యకర్తలకు సమాచారం చెప్పకుండా చేర్చుకోవడం సమాంజసం కాదు అన్నారు.ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే మండల, జిల్లా స్థాయి నాయకులం సమన్వయము చేసుకొని తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. చేరికల విషయంలో ఎమ్మెల్యే మేఘరెడ్డిని సమన్వయం చేసుకొని నిర్ణయం తీసుకోవాలని వెల్లడించారు. 10 సంవత్సరాలు పార్టీ అధికారంలో లేకపోయినా పార్టీని నమ్ముకున కార్యకర్తలు ఉన్నారని, మొన్నటి ఎన్నికల్లో ఎంతో కష్టపడ్డా కార్యకర్తలకు అవమానం జరిగేలా చేరికలు జరగడం సరైనది కాదన్నారు. ఈ సమావేశంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్ తో పాటు జిల్లా సెల్ మాజీ అధ్యక్షులు గంధం రాజశేఖర్,జిల్లా సెల్ మాజీ కోశాధికారి దూపం సర్వేష్, జిల్లా యువజన నాయకులు రంజిత్ కుమార్,మండల నాయకులు దయాకర్ రెడ్డి, జిల్లా సెల్ నాయకులు రాములు యాదవ్, వెంకట రమణ , సీనియర్ మండల నాయుకులు యుగేందర్ రెడ్డి,జగదీశ్వర్ రెడ్డి,టౌన్ ఉపధ్యక్షులు సునీల్ కుమార్, రజక నరసింహ,,భాను ప్రకాష్ రెడ్డి,1వార్డు ఇంచార్జి వినయ్,గౌడ్, కంచిరావు పల్లి గ్రామఅధ్యక్షుడు రాముడు,, మండల సెల్ ప్రధాన కార్యదర్శి వెంకటేష్, శివ సాయి,రాజగౌడ్, యువనాయకులు గంధం అంజి, పెద్దింటి చంద్రయ్య,శ్రీను పాల్గొన్నారు.

# పిల్లలకు పోలియో చుక్కలు తప్పనిసరి

- రెండు చుక్కలు వేయించి.. పోలియో పై విజయసాధిద్దాం
- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జయ చంద్ర మోహన్
- పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం





నవ తెలంగాణ-వనపర్తి

పిల్లల జీవితాల్లో నుంచి పోలియో మహమ్మారిని తరిమి కొట్టేందుకు రెండు పోలియో నిర్మూలన చుక్కలు వేయించి విజయాన్ని సాధిద్దామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జయ చంద్ర మోహన్ పిలుపునిచ్చారు. ఆదివారం పోలియో దినోత్సవం సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమానికి వైద్య ఆరోగ్యశాఖ జిల్లా అధికారి డాక్టర్ జయచంద్ర మోహన్ ముఖ్యఅతిథిగా హాజరై పోలియో చుక్కల కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పుడే పుట్టిన శిశువు నుంచి ఐదు సంవత్సరాల లోపు వయస్సు గల పిల్లలందరికి రెండు పోలియో చుక్కలు వేయించడం ద్వారా పోలియో వ్యాధిని సంపూ ర్ణంగా నిర్మూలించి విజయం సాధించా లన్నారు. సోమవారం,మంగళవారం డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.మొబైల్ బృందాలా ద్వారా కార్మిక పిల్లల కు పోలియో చుక్కలు కార్యక్రమం నిర్వహిసస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారిణి డాక్టర్ పరిమళ, మాస్ మీడియా ఇన్చార్జ్ చంద్రయ్య,హెల్త్ ఎడ్యుకేటర్ మధు,ఏఎన్ఎంలు ,ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

**వీపనగండ్ల** :ఉమ్మడి మండల కేంద్రంతో పాటు గ్రామాలలో చిన్నారులకు పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆదివారం వైద్య సిబ్బంది నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య కేంద్రం లో, కల్వరాల సబ్ సెంటర్లో మండల వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ చిన్నారులకు పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించి చిన్నారులకు చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి మండలంలో 40 కేంద్రాలల్లో ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా 5131 మంది చిన్నా రులను గుర్తించడం జరిగిందన్నారు. చిన్నం బావి మండల కేంద్రంలో బస్టాండ్ లో పోలియో చుక్కల వేసే క్యాంపు ఏర్పాటుచేసి చుక్కలు వేయడం జరిగిందన్నారు. ఆయా గ్రామాలల్లో పోలియో చుక్కలు వేయించని చిన్నారులకు సోమ, మంగళవారాల్లో వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి చుక్కలు వేయడం జరుగు తుందన్నారు చిన్నారుల తల్లిదండ్రులు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో డాక్టర్ రాజశేఖర్, వైద్య సిబ్బంది, సూపర్వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఆత్మకూరు** : ఆత్మకూరు ,అమరచింత మండల కేంద్రాలు గ్రామాలలో ఆదివారం పోలియో చుక్కల కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది.. ఆత్మకూరు మండల పరిధిలో 34 బూతులు ఏర్పాటు చేసి పోలియో చుక్కలు వేయడం జరిగింది, అదేవిధంగా రెండు మండలాలకు రెండు ట్రాన్స్ పాయింట్లు మొబైల్ టీమ్ లను ఏర్పాటు చేయడం జరిగింది. రెండు మండలాల్లో కలిపి పుట్టిన పిల్లలనుంచి ఐదు సంవత్సరాల లోపల పిల్లలకు 5167 కే టార్గెట్ కు గాను 4857 పిల్లలకు పోలియో చుక్కలు వేసినట్లు డాక్టర్ శరత్ కుమార్ పేర్కొన్నారు. అమరచింత మండల కేంద్రంలో దేశాయి మురళీధర్ రెడ్డి ప్రాథమిక ఆసుపత్రి నందు పోలియో చుక్కలను ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ సయ్యద్ కలాం పాషా ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ సురేష్, సామ్రాజ్యలక్ష్మి, సూపర్వైజర్ సురేందర్ గౌడ్, అంగన్వాడీ టీచర్లు, డాక్టర్ ని సార్, రూపశ్రీ నికిత,ఆశ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

**మదనాపురం** : పోలియో రహిత సమాజంగా తీర్చిదిద్దుటకు కృషి చేద్దామని డాక్టర్ భవాని రెడ్డి అన్నారు.మదనాపురం మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో ఆదివారం పోలియో చుక్కలను వేశారు.ఈ సందర్భంగా భవాని మాట్లాడారు.తల్లితండ్రులు తప్పకుండా 0నుండి5 సంవత్సరాల పిల్లలకు చుక్కల మందును తప్పకుండా వేయించాలన్నారు.ఇటుక బట్టలలో పని చేస్తున్న కార్మికుల పిల్లలకు పట్ల చొరవ తీసుకుని పంపిణీ చేశారు.వనపర్తి జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ జయచంద్ర మోహన్, పర్యవేక్షకురాలు డాక్టర్ పరిమళ పోలియో కార్యక్రమాన్ని పరిశీలించారు.దంతనూర్ గ్రామంలో వైస్ ఎంపిపి యాదమ్మ గోపాల్ రెడ్డి,మాజీ సర్పంచ్ శ్రావణి చిన్నపిల్లలకు చుక్కల మందును వేస్తూ అవగాహన కల్పించారు.మండల హెల్త్ సూపర్వైజర్ ప్రమీల ఆయా గ్రామాలలో తిరుగుతూ రికార్డులను పరిశీలించి వైద్య అధికారులకు పోలియో వివరాలను అందించారు.కార్యక్రమంలో డాక్టర్ ముజాఫర్, డాక్టర్ రతన్ కుమార్, హెచ్ఎ సురేష్, డిఈఓ విజయ్,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.







## ఎమ్మెల్యే మార్నింగ్ వాక్

**అచ్చంపేట :** గుడ్ మార్నింగ్ అచ్చంపేట కార్యక్రమంలో భాగంగా ఆదివారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పట్టణంలోని ప్రధాన రహదారిలో వాకింగ్ చేస్తూ ప్రజలను పలకరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోడ్డు పక్కన చిరు వ్యాపారులను పలకరిస్తూ వ్యాపారమెలా ఉందని, ఉపాధి అవకాశాలు ఏ విధంగా ఉంటున్నాయని తెలుసుకున్నారు. పట్టణ ప్రజలతో సరదాగా గడుపుతూ సాధారణ వ్యక్తిలాగా ప్రజలతో కలిసి టీ కొట్టు దగ్గర చాయ్ తాగారు. దిన పత్రికలు చదివారు. ఉదయం బస్టాండ్‌కు వెళ్లి ఉచిత రవాణా సౌకర్యం పథకం గురించి మహిళలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, రాజేందర్ న్యాయవాది, కౌన్సిలర్ గౌరీ శంకర్, అంతటి మల్లేష్, మల్లికార్జున్ తదితరులు ఉన్నారు.

## సీపీఐ(ఎం) మండల కార్యదర్శిగా చింతల నాగరాజు



**ఉప్పునుంతల :** అచ్చంపేట సీపీఐ(ఎం) కార్యాలయంలో సీపీఐ(ఎం) విస్తృతస్థాయి సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యల్.దేశ్య నాయక్ సమక్షంలో మండల కార్యదర్శిగా చింతల నాగరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు శ్రీరాములు, లక్ష్మయ్య రాములు, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

## కళ్యాణోత్సవ పత్రికలను ఆవిష్కరణ

**వెల్దండ :** మండల కేంద్రంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ఈనెల 8న నిర్వహించే వీరబ్రహ్మేంద్రస్వామి, గోవిందమ్మల కళ్యాణోత్సవ పత్రికలను ఆదివారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, నాయకులు కాయితి విజయకుమార్ రెడ్డి, మోతిలాల్ నాయక్, మట్ట వెంకటేష్ గౌడ్, పుల్లయ్య, ఎర్ర శీను, ముదిగొండ రమేష్, క్రిస్టల్, గోపాల్, నిర్వాహకులు మిర్యాల రాజయ్య, అన్నదానం కృష్ణయ్య పాల్గొన్నారు.

## విద్యార్థినీలకు ప్రేరణ తరగతులు

**ఉప్పునుంతల :** భారత్ విద్యా ఉద్యమం ఆధ్వర్యంలో కేజీబీవీ ఉప్పునుంతల విద్యార్థినీలకు ప్రేరణ తరగతులను ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య వక్తగా భారత్ విద్యా ఉద్యమం వ్యవస్థాపకులు, మోటివేషనల్ స్పీకర్ టీచర్ గాజుల వెంకటేష్ హాజరై విద్యా ప్రాముఖ్యతను, పరీక్షలకు ఎలా సన్నద్ధం కావాలో తెలిపారు. గత పరీక్ష ప్రశ్నాపత్రాలను పరిశీలించి ఏ విషయంలో, ఏ టాపిక్స్‌లో, ఏ స్థాయిలో ప్రశ్నలు అడుగుతున్నారో తెలుసుకుని ఆ విధంగా సిద్ధం కావాలన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన సాఫ్ట్వేర్ ఉద్యోగి ఇమ్మడి సైదులు, టీచర్లు రవిందర్, భూపతి కుమార్, శ్రీనివాస్ మాట్లాడుతూ మేము పేద పరిస్థితుల్లో ఉండి కూడా ఏరోజు చదువును నిర్లక్ష్యం చేయలేదని, అందుకే ఇప్పుడు గౌరవప్రదమైన ఉద్యోగాలు సాధించామన్నారు. అనంతరం పదో తరగతి విద్యార్థినీలకు పెన్నులు అందజేశారు. ఎస్‌వో సైదా, సీఆర్టీలు జ్యోతి, ఆసీఫా మాట్లాడుతూ ఈ పరీక్ష సమయంలో విద్యార్థినీలకు ప్రేరణ తరగతులు ఎంతో అవసరమన్నారు. వాళ్ళు చెప్పిన విషయాలను పాటించి మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

## కడుపు పేదరికం నుంచి గురుకుల ఉద్యోగం



**బిజినేపల్లి :** మండలంలోని మమ్మాయిపల్లి గ్రామానికి చెందిన పానుగంటి ప్రేమ్ కుమార్ గురుకుల పాఠశాలలో టీజీటీ సోషల్ సబ్జెక్టులో ఉత్తీర్ణత సాధించారు. ఇతను చిన్నతనంలోనే తన తల్లిని పోగొట్టుకొని తండ్రి పెంపకంతో వారి అన్నదమ్ముల సహకారంతో చదువుకుంటూ ఈ ఉద్యోగాన్ని సాధించారు. ఒకటి నుంచి 5వ తరగతి వరకు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మమ్మాయిపల్లిలో, 6 నుంచి 10 వరకు జడ్పీహెచ్ఎస్ బిజినేపల్లి బాయ్స్ స్కూల్లో విద్యను అభ్యసించి, ఓపెన్ ఇంటర్ అంబేద్కర్ సంస్థలో చదువుతూ, అలాగే డిగ్రీని కూడా ఓపెన్ డిగ్రీ చేస్తూ పీజీ ఉస్మానియా యూనివర్సిటీలో ఎంఏ హిస్టరీ చదివి ఉత్తీర్ణత సాధించి 2019 నుంచి 2021 చదువుతూ ఆ తర్వాత ఉద్యోగ అన్వేషణ భాగంగా చదివి గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయునిగా నియామకంపై గ్రామం ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అతను మాట్లాడుతూ నేను ఈ స్థాయికి చేరుకోవడానికి మా అన్నలు ప్రభాకర్, జోసెఫ్, మా అక్క, బావ లేట్ల భాను, రోజా నాకు అన్ని విధాలుగా సహాయం చేశారు. నేను ఈ స్థాయికి రావడానికి ప్రధాన కారణం మా అన్న పానుగంటి ప్రభాకర్ ముఖ్య కారణమన్నారు. వారికి ఎప్పటికి రుణపడి ఉంటానన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

**తాడూర్ :** తాడూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రాష్ట్ర బృందం ఆకస్మికంగా తనిఖీ చేసింది. ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమ అమలుపై తాడూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా.రవికుమార్‌తో సమావేశమై జిల్లా వ్యాప్తంగా అమలవుతున్న పోలియో చుక్కల కార్యక్రమ అమలును తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రామాంజనేయులు, నర్సింహా రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో 2011 నుండి ఇప్పటి వరకు పోలియో కేసులు నమోదు కాలేదని మన పక్క దేశాలలో పోలియో కేసులు నమోదయ్యాయి. కాబట్టి పాజిటివ్ ఉన్న దేశాల నుండి మళ్ళీ మనదేశంలోకి వచ్చే అవకాశం ఉన్నందున ముందు జాగ్రత్తగా ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచనల మేరకు పోలియో చుక్కల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. హైరిస్క్ ఏరియాలైన ఇటుక బట్టీలు, నిర్మాణ ప్రాంతాలు సంచార జాతుల నివాసాలలో ఎక్కువ ప్రాధాన్యతను ఇవ్వాలని ఏరియాలను క్షుణ్ణంగా పరిశీలించి 0-5ఏళ్ల లోపు ఉన్న ఏ ఒక్క చిన్నారిని వదిలిపెట్టకుండా పోలియో చుక్కలు వేయించాలన్నారు. రాష్ట్ర బృందం సభ్యులు నాగర్‌కర్నూల్ జిల్లాలో అమలవుతున్న పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందని, అమలులో ఎటువంటి లోపాలు లేకుండా నిర్వహిస్తున్నారని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు కృష్ణ, సంతోష్, అభిరామ్, జిల్లా మస్ మీడియా అధికారి నర్సింహ, అసిస్టెంట్ మలేరియా అధికారి ఆర్.శ్రీనివాసులు, జిల్లా వాక్సిన్ స్టోర్స్ మేనేజర్ కుమార్, పర్యవేక్షణ అధికారులు నటరాజ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలి

- **సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్.దేశ్య నాయక్**

**నవతెలంగాణ-అచ్చంపేట**



పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలనీ సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్.దేశ్య నాయక్ పిలుపునిచ్చారు. ఆదివారం సీపీఐ(ఎం) డివిజన్ విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దేశ్యా నాయక్ మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాంగానే సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగ ఉపాధి అవకాశాలు యువతకు కల్పిస్తానన్న మోడీ ఉన్న ఉద్యోగాలకు గ్యారెంటీ లేకుండా చేస్తున్నాడని ఆరోపించారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకపోగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలు ఎల్ఐసీ, రైల్వే, బ్యాంకు, రోడ్లు విమానయానం, ఉక్కు పరిశ్రమలు, ఇలాంటి భారీ పరిశ్రమలను సంస్థలను ప్రైవేటు కర్పించడం దుర్మార్గమన్నారు. ఈ దేశంలో ఉన్న బడా పెట్టుబడిదారులకు రాయితీలు ఈ పది సంవత్సరాల కాలంలో రూ.11లక్షల కోట్లు రాయితీలుగా ప్రకటించారని, ఈ దేశంలో రైతు ఆరుగాలం కష్టపడి పండించే పంటకు గిట్టుబాటు ధర ఎంఎస్పీ ఉండాలని ఢిల్లీలో లక్షలాదిమంది పోరాటం చేస్తుంటే నోరు మెదపటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పోరాటం చేస్తున్న రైతుల పట్ల కర్కశంగా పోలీసులను పెట్టి దాడులు చేసి రైతుల ప్రాణాలను తీస్తున్న మోడీకి ఈ దేశ ప్రజలు గుణపాఠం చెప్పక తప్పదన్నారు. బీజేపీ ప్రభుత్వం ఈ దేశంలో ఉండే రైతాంగం కార్మికుల పట్ల యువకుల పట్ల ఆలోచన చేయడం లేదని బీజేపీ ప్రభుత్వాన్ని కాపాడడం కోసం వేల కోట్ల రూపాయలు విరాళాలు ఇచ్చే బడా పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తుందన్నారు. సర్వ సంపదను పెట్టుబడిదారులకు దోచిపెట్టడమే వారి విధానమన్నారు. ఇప్పటికైనా రైతాంగం, కూలీలు, కష్టజీవులు, కార్మికులు, యువత బీజేపీ ప్రభుత్వ విధానాన్ని పెద్ద ఎత్తున ప్రచారం చేసి ఓడించడం కోసం కృషి చేయాలన్నారు. మతం పేరుతో బీజేపీ ప్రభుత్వం రాజకీయం చేయడం తగదని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇప్పటికైనా ఈ దేశం భారత రాజ్యాంగం పట్ల గౌరవంతో మెలగాలని హితబోధన చేశారు. ఒకపక్క రాజ్యాంగం చెపుతూనే మరోపక్క రాజ్యాంగాన్ని తూట్లు పొడిచే విధానాల్ని అవలంబిస్తుందని ఆరోపించారు. సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు శంకర్ నాయక్, సీపీఐ(ఎం) అచ్చంపేట మండల కార్యదర్శి మల్లేష్, ఉప్పునుంతల మండల కార్యదర్శి నాగరాజు, నాయకులు లాల్ మహ్మద్, వెంకటయ్య సైదులు, లక్ష్మయ్య, రాములు, బక్కయ్య, శ్రీరాములు కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

# ప్రజలనుండే కవిత్వం రావాలి

- **కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న**

**నవతెలంగాణ-కందనూలు**



ప్రజల నుండి కవిత్వం రావాలని ఆ దిశగా ఏర్పడిన సంఘమే అభ్యుదయ రచయితల సంఘమని కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సింగిల్ విండో సమావేశపు హాల్‌లో ఉమ్మడి అభ్యుదయ రచయితల సంఘం జిల్లా మహాసభలు జిల్లా అధ్యక్షులు కల్వకోల్ మద్దిలేటి అధ్యక్షతన నిర్వహించారు. ఈ మహాసభలకు ముఖ్యఅతిథిగా హాజరైన గోరటి వెంకన్న మాట్లాడుతూ సమ సమాజ మార్పు కోసం ఈ వ్యవస్థలో సమానత్వ మార్పు కోసం ఏర్పడిన సంఘమే అభ్యుదయ రచయితల సంఘమన్నారు. స్వాతంత్యం కన్నా ముందే ప్రగతి శీల భావాలతో ఏర్పడ్డ సమాజంలో అభ్యుదయ కవులెంతో మంది పని చేశారన్నారు. శ్రీశ్రీ, కొడవటి గంటి కుటుంబరావు, బొల్లి ముంత సాంబశివరావు, రాచమల్లు, చా.సో., తాపీదర్మారావు, వట్టికోట ఆళ్వారు స్వామి, దాశరథి, కృషమాచార్య, ఎందరో మహా కవులు అభ్యుదయ సంఘాన్ని నడిపారని, వీరికన్నా ముందు గౌతమ బుద్ధుడు మహత్మ జోతిరావుపూలే, వీరబ్రహ్మం, వేమన, కబీరు, నారాయణ గురు, బాబా సాహెబ్ అంబేద్కర్ ఎందరో మహనీయులు పోరాడిన మార్గమే అభ్యుదయ మార్గమని, అరసం సంఘం పుట్టుకకు కారణమన్నారు. జాతీయ నాయకులు వేల్పుల నారాయణ మాట్లాడుతూ 1936 ఉత్తరప్రదేశ్ లక్నోలో ప్రోగ్రేసివ్ రైటర్స్ ఏర్పడిందని, 1943లో తెనాలిలో మొదటి మహాసభ జరిగిందని అనాటి నేటి వరకు తాడిత పీడిత ప్రజల పక్షాన పోరాడుతున్న ఏకైక సంఘం అరసమన్నారు. రాష్ట్ర కార్యదర్శి రాపోలు సుదర్శన్, రాష్ట్ర అధ్యక్షులు పల్లేరు వీరామస్వామి, పాలమూరు అధ్యయన వేదిక అధ్యక్షులు రాఘవాచారి, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏశేశ్వరం వెంకటేష్ మాట్లాడుతూ వచన కవిత్వం శిల్పం నిర్మాణంలోని మెలకువలు సౌందర్యాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పెబ్బేటి మల్లికార్జున్, బొడ్డుపల్లి సాయిశంకర్, సీపీఐ రాష్ట్ర నాయకులు ఆనంద్ జీ, సీనియర్ జర్నలిస్టు కందికొండ మోహన్, డాక్టరు భీంపల్లి శ్రీకాంత్, కె.లక్ష్మన్ గౌడ్, కవులు వనపట్ల సుబ్బయ్య, వహీద్ ఖాన్, ఎదిరేపల్లి కాశన్న, కే.శ్యామల, పద్మావతి, డాక్టర్ యల్.విజయ, హారిని, కేపి.లక్ష్మీ నరసింహా, ప్రతాప్ కౌటిళ్య, గుడిపల్లి నరసింహా రెడ్డి, ఎస్‌టీయూ అధ్యక్షులు సంగం మురళి, డి.రాములు, ముచ్చర్ల దినకర్, నూనే క్రాంతి, కళాకారులు సంఘం కురుమూర్తి, గోపాల్, పర్వతాలు, సంతోష్, సురేష్, మధు, ప్రవీణ్ కుమార్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిని గెలిపించాలి : ఎమ్మెల్యే



**నవ తెలంగాణ-కందనూలు**

యువనేత రాహుల్ గాంధీకి మద్దతుగా నిలబడటం ఇప్పుడు మన ముందున్న కర్తవ్యం. కాంగ్రెస్ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆరు గ్యారంటీల పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా నాగర్‌కర్నూల్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కష్టపడి పని చేశారన్నారు. ఇప్పుడు కూడా అదే విధంగా పనిచేసి నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానాన్ని రాహుల్ గాంధీకి బహుమతిగా ఇద్దామన్నారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని అన్ని అసెంబ్లీ స్థానాల్లో నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలందరూ కలిసి కట్టుగా పనిచేసి కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. నాయకులు, కార్యకర్తలు ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు అమలవుతున్న తీరును వివరించాలన్నారు. రాబోయేది కేంద్రంలో ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పడుతుంది. కాబట్టి బీజేపీ, బీఆర్ఎస్ నాయకుల అవినీతి అక్రమాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ ముందుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో ఢిల్లీలో ప్రత్యేక ప్రతినిధి డాక్టర్ మల్లురవి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి.చిన్నారెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కుచుకుల్ల రాజేష్ రెడ్డి, గద్వాల నియోజకవర్గ ఇన్చార్జ్ జెడ్పీ చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 5న వ్యకాసం జిల్లా విస్తృతస్థాయి సమావేశం

**వంగూరు :** ఈనెల 5న నాగర్‌కర్నూల్ జిల్లా సీఐటీయూ కార్యాలయంలో జరగబోయే జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం విస్తృత స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని జిల్లా ఉపాధ్యక్షులు బండపల్లి బాలస్వామి తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటరాములు, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి నరసింహులు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. ఉపాధి కూలీలు ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## 'ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకుందాం'



**బల్మూరు :** వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఘన మెజారిటీతో గెలిపించుకుందామని అచ్చంపేట ఎమ్మెల్యే డీసీసీ అధ్యక్షులు డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. బల్మూరు మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని నాయకులకు, కార్యకర్తలు, అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కూడా నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థినీ గెలిపించాలన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎలా పని చేశారో అదేవిధంగా అందరూ కలిసికట్టుగా పని చేసి మన అచ్చంపేట నియోజకవర్గం నుండి భారీ మెజార్టీ ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు వెంకట్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్, సీనియర్ నాయకులు శ్రీపతిరావు, నర్సింగ్ రావు, సుధాకర్ గౌడ్, ఖదీర్, కాశన్న యాదవ్, ఓబీసీ సెల్ అధ్యక్షులు గిరివర్ధన్ గౌడ్, మైసన్న పాల్గొన్నారు.

## ఎంపీ టికెట్ నాదే.. గెలుపు నాదే : మల్లురవి



**వెల్దండ :** వచ్చే పార్లమెంటు ఎన్నికలలో నాగర్‌కర్నూల్ నియోజకవర్గం ఎంపీ టికెట్ నాదేనని, అలాగే అందులో గెలుపు నాదేనని పీసీసీ ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీ మల్లురవి ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం మండల కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలే పార్లమెంటు ఎన్నికలలో మరోసారి పునరావృతం అవుతాయన్నారు. ప్రధానంగా నాగర్‌కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గంలో గత 2018 ఎన్నికల్లో 15 రోజుల ముందు టికెట్ ఇచ్చిన నియోజకవర్గంలో దాదాపు 3 లక్షలకు పై చిలుకుతో ప్రజలు నాపై అభిమానం ఉంచారన్నారు. ఈసారి ఎన్నికల్లో పార్టీ అధిష్టానం తప్పనిసరిగా టికెట్ నాకే ఇస్తుందని, అందులో భారీ మెజారిటీతో నేను ఎంపీగా గెలుపొందడం ఖాయమన్నారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, నాయకులు మోతిలాల్ నాయక్, వెంకటయ్య గౌడ్, ఎర్ర శ్రీను, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన పల్స్ పోలియో



కందనూలులో..

**నవతెలంగాణ-కందనూలు**

జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో, ఈదమ్మ గుడి దగ్గర ఏర్పాటు చేసిన పోలియో బూత్‌లలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా.కె.సుధాకర్ లాల్ చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 0-5ఏళ్ల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలన్నారు. బస్టాండ్ పరిధిలో ప్రతి ఒక్క బస్‌ను క్షుణ్ణంగా పరిశీలించి పోలియో చుక్కలు వేయించాలన్నారు. హైరిస్క్ ఏరియాలైన ఇటుక బట్టీలు, నిర్మాణ ప్రాంతాలు, సంచార జాతుల నివాసాలలో చిన్నారులను గుర్తించి చుక్కలు వేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. రవి కుమార్,ప్రోగ్రామ్ అధికారి కృష్ణ మోహన్, మస్ మీడియా అధికారి నర్సింహ, రెడ్ క్రాస్ సెక్రటరీ రమేష్ రెడ్డి జిల్లా వాక్సిన్ స్టోర్స్ మేనేజర్ కుమార్, పర్యవేక్షణా అధికారి కేశవులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

**వెల్దండ :** 0-5ఏళ్ల లోపు ప్రతి చిన్నారికి పల్స్ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని తెలంగాణ ప్రభుత్వ ఢిల్లీ అధికార ప్రతినిధి మల్లు రవి అన్నారు. ఆదివారం మండల కేంద్రం, మండల పరిధిలోని ఆయా గ్రామాలలో పల్స్ పోలియో వైద్య శిబిరాలు నిర్వహించారు. కార్యక్రమంలో వెల్దండ వైద్యాధికారి సుమలత, మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, మోతిలాల్ నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, ఎర్ర శీను, తదితరులు పాల్గొన్నారు.



వెల్దండలో..

**తిమ్మాజీపేట :** జిల్లాలో 0-5ఏళ్ల లోపు పిల్లలకు పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతమైనట్లు ప్రోగ్రామ్ ఫీసర్ డాక్టర్ సాయినాథ్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో వున్నా ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. మండలంలో పల్స్ పోలియో ఎన్ని కేంద్రాలు ఏర్పాటు చేశారు. రూట్లు ఎన్ని పోలియో చుక్కలు వేయాల్సిన పిల్లల సంఖ్య తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన పోలియో చుక్కల కేంద్రాన్ని తనిఖీ చేసిన పరిశీలించారు. ఆయన వెంట హెచ్ఈఓలు విద్యాసాగర్, విజయ్‌కుమార్, మెడికల్ ఆఫీసర్ స్వప్న, ఫార్మసిస్ట్ బాలరాజ్, సూపర్వైజర్ గౌస్, సిబ్బంది ఉన్నారు.

**పెంట్లవెల్లి :** మండల పరిధిలో ఆదివారం పోలియో చుక్కల కార్యక్రమం విజయవంతంగా సాగింది. ఈ సందర్భంగా ఎంపీహెచ్ఎస్ కే.మంజుల మాట్లాడుతూ ఐదేళ్లలోపు చిన్నారులకు ఖచ్చితంగా పోలియో చుక్కలు వేయించాలన్నారు. కార్యక్రమంలో రమాదేవి ఏడబ్ల్యూటీ, సుకన్య, జ్యోతి ఆశ వర్కర్లు ఉన్నారు.

**పెద్దకొత్తపల్లి :** మండల కేంద్రంలో అదేవిధంగా గ్రామ గ్రామాన ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రాలలో మండల ప్రజలు ఉత్సాహంగా పల్స్ పోలియో చుక్కలను చిన్నారులకు వేయించారని డాక్టర్ రోహిత్ కుమార్ అన్నారు. పిల్లల భవిష్యత్తు కోసం చిన్నారులకు పోలియో చుక్కలను వేయించిన ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో గ్రామ పంచాయతీ కార్యాలయం దగ్గర, నాయనోనిపల్లి జాతరలో, ప్రతి గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయాలలోను, కూడలిలోను చుక్కల ఏర్పాటు చేసి నట్లు ఆయన తెలిపారు.

**ఊరుకొండ :** చిన్నారులకు రెండు పోలియో చుక్కలు వేయించి నిండు ప్రాణాలకు రక్షణ కల్పించాలని పోలియో రహిత సమాజంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు ఐదేళ్ల చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని మండల వైద్య సిబ్బంది తెలిపారు. ఆదివారం దేశంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్స్ పోలి యో కార్యక్రమంలో భాగంగా ఉరుకొండ మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని వైద్య సిబ్బంది పకడ్బందీగా నిర్వహించారు. కార్యక్రమాల్లో ఆయా గ్రామాల నాయకులు, గ్రామ పెద్దలు, మండల వైద్య సిబ్బంది, ఆశ, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

**వంగూరు :** మండలంలో 0-5ఏళ్ల లోపు పిల్లల సంఖ్య 3170 టార్గెట్ పూర్తి చేయడానికి 31 పోలియో కేంద్రాలను ఏర్పాటు చేమని సీహెచ్ఓ సుధాకర్ తెలిపారు. 3 రూట్లలో ముగ్గురు రూట్ సూపర్ వైజర్లను, పోలియో కేంద్రాలకు దూరంగా ఉన్న వారి కోసం ఒక మొబైల్ టీం ఏర్పాటు చేశామన్నారు. ఇంకా కూడా వేయని పిల్లలకు రెండు రోజులు వేస్తామని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్లు, ఆశ వర్కర్లు, అంగన్వాడీలు, తదితరులు పాల్గొన్నారు.

## పోలియో కేంద్రాలను తనిఖీ చేసిన డిప్యూటీ డీఎంహెచ్‌ఓ



**ఉప్పునుంతల :** మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ గీత ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి పోలియో నమోదు శాతం రికార్డులను పరిశీలించారు. అనంతరం మండల పరిధిలోని వెల్టూర్, ఈరట్వానిపల్లిలో పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. మండలంలో అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదేళ్ల లోపు పిల్లలు మొత్తం 2,942 ఉండగా మొదటి రోజు 2,883 మందికి చుక్కలు వేశామని, మొదటి రోజు పోలింగ్ 98శాతం పూర్తయిందని జోన్స్ ఫార్మసిస్ట్ శ్రీనివాసులు తెలిపారు. మిగిలిన వారికి సోమ, మంగళవారాలలో ఇంటింటికి తిరిగి చుక్కలు వేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో క్లస్టర్ల సిబ్బంది, సీహెచ్ఓ, అంగన్వాడీ, ఆశాలు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వడ్డెర సంఘం ఏకగ్రీవ ఎన్నిక



**పెద్దకొత్తపల్లి :** జొన్నల బొగుడ గ్రామ వడ్డెర కుల బంధువుల సమక్షంలో ఆదివారం నూతన వడ్డెర సంఘం కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల వడ్డెర సంఘం అధ్యక్షులు పశువుల నరసింహ ఒక ప్రకటనలో తెలిపారు. అధ్యక్షులుగా ముద్దంగుల వెంకటస్వామి, ఉపాధ్యక్షులు దండుగుల కురుమయ్య, ప్రధాన కార్యదర్శి ముద్దంగుల లక్ష్మి నారాయణ, కోశాధికారి ముద్దంగుల బాలయ్య, సలహాదారులు పీట్ల చిన్నయ్య, ముధంగుల ఎల్లస్వామిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు, ఈరగదిండ్ల మల్లేష్, ఉపాధ్యక్షులు దండుగుల మద్దిలేటి, ప్రధాన కార్యదర్శి జరుపటి రాజు, సహాయక కార్యదర్శి దారంగుల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆత్మీయ సమ్మేళనం




**నవతెలంగాణ-పెంట్లవెల్లి**

మండలంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసాన్ని పూర్తి చేసిన 1985-86 సంవత్సరం పూర్వ విద్యార్థులు ఆదివారం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడిచిపోయిన కాలం ఎంతో మధురమైనదని పాఠశాల విద్యా జీవితం తిరిగి రానిదని తమ పూర్వజ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ తమ అనుభవాలను పంచుకున్నారు. వివిధ స్థాయిలో ఉన్న మనం అందరం ఒక దగ్గర కలవడం అనేది ఇప్పుడు అసాధారమైన విషయమని, అందుకే ఈ ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా మనందరం కలవచ్చని ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. వివిధ స్థానాల్లో ఉన్న మనమందరం పాఠశాల అభివృద్ధికి, పురోగతికి మన వంతు కృషి చేస్తామని వారు పాఠశాల ఉపాధ్యాయ బృందానికి తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది సివి.రామన్, అర్జున్ గౌడ్, శ్రీధర్, పాఠశాల నిర్వహణ కమిటీ సభ్యులు, పూర్వ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

**వంగూరు :** మండలంలోని జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వం పాఠశాలలో 2002-2003 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు 22 సంవత్సరాల తర్వాత ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చదువు చెప్పిన ఉపాధ్యాయులను పిలిపించి ఘనంగా సన్మానం నిర్వహించి, 22 సంవత్సరాల క్రిందట చదివిన అందరూ కలుసుకొని ఆప్యాయత ప్రేమ స్నేహ బంధం అప్పటి చిలిపి చేష్టలను మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ప్రతి ఒక్కరు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ చదువుతూనే ఉన్నత శిఖరాలకు ఎదగవచ్చని, చదివిన తరువాత ఏ పనైనా చేయవచ్చు. ఉపాధ్యాయులు సర్దార్ చంద్రారెడ్డి, వెంకట్ రెడ్డి, విజయ్ కుమార్, శంకరయ్య, వరలక్ష్మి, చెన్నకేశవులు, శంకర్ నాయక్, శ్రీనివాసులు, అటెండర్ రాజబాబు, బలరాం, లింగమ్మను ఘనంగా సన్మానించి పాదాలకు నమస్కరించారు. ఇలాంటి పూర్వ విద్యార్థుల సమ్మేళనాలు ఎన్ని పెట్టుకున్న తక్కువేనని సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎల్లాగౌడ్, జనార్ధన్, రాజు, మురళి, సైదులు, సురేష్, వెంకటయ్యగౌడ్, కృష్ణ, నర్మదా, సంధ్య మాధవి, వనిత, ఉమారాణి, శివలీల, తదితరులు ఉన్నారు.



## ఫ్రీ మెడికల్ మెగా హెల్త్ క్యాంప్ విజయవంతం




**కందనూలు :** నాగర్‌కర్నూలు జిల్లా ఓల్డ్ పోలీసు హెడ్ క్వార్టర్‌లో ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ మెగా ఫ్రీ మెడికల్ హెల్త్ క్యాంప్‌నీ 14మంది స్పెషలిస్ట్ డాక్టర్లతో నిర్వహించి జిల్లాలో ఉన్న పోలీస్ ఆఫీసర్‌తో పాటు వాళ్ళ ఫ్యామిలీ మెడికల్ చెకప్ చేసుకునేందుకు వీలు కల్పించారు. ఈ కార్యక్రమానికి ఏఆర్ భరత్ అన్ని విధాల సౌకర్యాలు కల్పించారు. అలాగే డీసీఆర్‌బీ డీఎస్పీ సత్యనారయణ అన్ని రకాల వ్యాధులకు చెందిన డాక్టర్స్‌నీ వచ్చే విధంగా కృషి చేశారని ఎస్పీ తెలిపారు. అలాగే నాగర్‌కర్నూల్ డీఎస్పీ శ్రీనివాస్, అచ్చంపేట డీఎస్పీ, కల్వకుర్తి డీఎస్పీతో పాటు జిల్లాలో ఉన్న ఆఫీసర్స్ అందరూ ఈ మెడికల్ క్యాంప్‌లో పాల్గొన్నారని అందరూ బాగా సపోర్ట్ చేరని ఎస్పీ తెలిపారు. జిల్లా నుండి పోలీస్ ఆఫీసర్స్, ఫ్యామిలీస్ దాదాపుగా 500మంది పాల్గొని వాళ్ళ మెడికల్ కండిషన్‌ని తెలుసుకు న్నారు. ఇక ముందు కూడా జిల్లాలో ఉన్న సబ్ డివిజన్లలో కూడా కండక్ట్ చేస్తామ ని, అలాగే ఏజెన్సీ ఏరియా అయిన అమ్రాబాద్ మండలంలో షెడ్యూల్ ట్రైబ్స్‌కి కూడా ఫ్రీ మెడికల్ క్యాంప్ కండక్ట్ చేస్తామని ఎస్పీ తెలిపారు.

## విద్యార్థులపై దృష్టి సారించండి

- **బహుజన విద్యార్థి సమైక్య జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ**

**కందనూలు :** బహుజన విద్యార్థి సమైక్య ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎస్సీ-సి హాస్టల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా బహుజన విద్యార్థి సమైక్య జిల్లా అధ్యక్షుడు కే.రామకృష్ణ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలన్నారు. హాస్టల్ వార్డెన్‌లు స్థానికంగా ఉంటూ విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేసేలా చూడాలన్నారు. పదో తరగతి విద్యార్థులకు ఈనెల 18 నుండి వార్షిక పరీక్షలు జరుగుతున్న సందర్భంగా వసతి గృహాల వార్డెన్‌లు స్థానికంగా హాస్టల్లో టైం టేబుల్ ప్రకారం ఉంటూ ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలన్నారు. విద్యార్థులకు సమయానికి మెనూ ప్రకారం భోజనం, మానసిక ఒత్తిళ్లకు గురి చేయకుండా పరీక్షలకు సన్నద్ధం చేయాలన్నారు. విద్యార్థుల భవిష్యత్తు అభివృద్ధి అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రతి హాస్టల్లో ఉదయం, సాయంత్రం వేళలో స్టడీ అవర్స్ నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో బీఎస్ఎఫ్ నాయకులు కృష్ణ, తరుణ్, సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.



## ఇచ్చిన మాటను నెరవేర్చుకున్న నాయకుడు ఎమ్మెల్యే

- కాంగ్రెస్ సీనియర్ నాయకులు పట్వారి సిద్ధప్ప మాస్టర్

నవతెలంగాణ-క్రిష్టా

ఇచ్చిన మాటను నెరవేర్చుకున్న నాయకుడు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పట్వారి సిద్ధప్ప మాస్టర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని పూర్వవైభవం తీసుకుని వచ్చిన ఘనత ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికే దక్కుతుందన్నారు. 2018 సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీకి నాయకుడే లేని పరిస్థితిలో కున్సి గ్రామసభ వేదికగా ఆనాడు హాజరైనా వాకిటి శ్రీహరి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీనీ నియోజకవర్గంలో పూర్వ వైభవం తీసుకువస్తానని మాట ఇచ్చారని అందులో భాగంగానే ఈనాడు ఆ మాట నెరవేర్చారని ఆయన గుర్తు చేశారు. అదేవిధంగా నియోజకవర్గంలోని ప్రతి గ్రామం తిరుగుతూ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేసి ప్రజా ఆదరణ పొంది ఎమ్మెల్యేగా తెలుపు పొందారని, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కాంగ్రెస్‌కి చేసిన కృషిని ఆయన కొనియాడారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామ అభివృద్ధికి ఆయన కృషి చేస్తారని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి వెంటనే మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కృష్ణ, మండల టౌన్ ప్రెసిడెంట్ సిద్రాం ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని పరామర్శ



**గట్టు :** మండల పరిధిలోని చాతన గ్రామానికి చెందిన తాయారు కుమారుడు ఎమ్మిగనూరు పట్టణంలో, రోడ్డుపై వెళ్తుండగా, తాయప్ప కుమారుడిని దివ్యచక్ర వాహనం రోడ్డు ప్రమాదంలో, చేతికి, ఫ్యాక్చర్ కావడంతో, విషయం తెలిసిన వెంటనే, గట్టు ఎంపీపీ విజయ్ కుమార్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న, తాయప్ప కుమార్‌ని పరామర్శించారు. అక్కడున్న డాక్టర్లకు, మంచి చికిత్స ఇవ్వాలని, డాక్టర్లకు తెలియజేశారు. బాలుడు, తల్లిదండ్రులకు ధైర్యంగా ఉండాలని, ఏం కాదని, ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో గట్టు ఎంపీపీ జె.విజయ్ కుమార్, కార్తీక్ గౌడ్, తదితరులు ఉన్నారు.

## శ్రీశైల యాత్రికులకు మెడికల్ క్యాంప్



**అలంపూర్ :** అలంపూర్ మీదుగా శ్రీశైలానికి వెళ్ళే యాత్రికులకు ఆదివారం యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో 3వరోజు యువజన కాంగ్రెస్ అలంపూర్ మండల అధ్యక్షుడు ఒస్పరి శ్రీనివాసులు ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశారు. యాత్రికులకు మందులతో పాటు మజ్జిగ, మంచినీరు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ జనరల్ సెక్రటరీ పి.లక్ష్మేందర్ రెడ్డి, ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షులు శేశి రెడ్డి, బీసీసెల్ మండల అధ్యక్షుడు గోపాల్ నాయుడు, యూత్ కాంగ్రెస్ నాయకులు శివనాయుడు, సురేష్, రంజిత్, శంకర్ గౌడ్, పరుశరాం, రఫీ, శ్రీను, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ప్రెసిడెంట్ ఆసిఫ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

**సంపత్ కుమార్‌కి ఎంపీ టికెట్ ఇవ్వాలి..**

ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్‌కు నాగర్‌కర్నూల్ ఎంపీ టికెట్ ఇవ్వాలని ఆదివారం కాంగ్రెస్ నాయకులు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దేవరపోగు నరసింహ, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు బుచ్చన్న, ఎల్లన్న, ధర్మరాజు, శేఖర్, జి.బాబు పాల్గొన్నారు.

## మాంసాహారం వద్దు... శాకాహారం ముద్దు




**నారాయణపేట టౌన్ :** జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి ఆదివారం శ్రీ పాద వల్లభ మార్కోబా పిరమిడ్ ధ్యాన మందిరం ఆధ్వర్యంలో పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించి మాంసాహారం వద్దు... శాకాహారం ముద్దు అంటు నినాదాలు చేస్తూ శాసనపల్లి రోడ్లో గల శ్రీపాద శ్రీ వల్లభ మార్కోబా పిరమిడ్ ధ్యాన మందిరం వరకు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక ప్రాణిని మనము బ్రతికించ లేనప్పుడు ఆ ప్రాణిని చంపే హక్కు మనకు లేదంటూ మాంసం అంటే పాపహారం మాంసాహారాన్ని మానండి జీవహింసకు దూరంకండి అని నినాదాలు చేశారు. శ్రీకృష్ణుడు, వీరబ్రహ్మం, గౌతమ బుద్ధుడు, శిరిడి సాయిబాబా, సత్య సాయిబాబా, మాత మనికేశ్వరి బోధించిన మార్గాన్ని అనుసరిద్దామని మాంసాహారాన్ని మానుకుందామని శాకాహారాన్ని భుజిద్దామని అన్నారు. మాంసాహారం వలన బుద్ధి మందగిస్తుందని శాఖాహారం వలన మనసు ఉల్లాసపరితంగా ఉంటుందని జ్ఞాన శక్తి పెరుగుతుందని అన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి : డీఎస్పీ

నవ తెలంగాణ-నారాయణపేట టౌన్



వివాదాలు అనేవి పెంచుకోవాలనుకుంటే జీవితకాలం కొనసాగుతాయి. ఒకవేళ ఇంతటితో కలిసుంటామని ఒక నిర్ణయానికి వస్తే ఇప్పుడే అవి సమసిపోతాయని, రాజీమార్గమే రాజమార్గమని డీఎస్పీ ఎన్.లింగయ్య అన్నారు. జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా జిల్లాలో వివిధ రకాల రాజీపడదగు కేసులలోని కక్షిదారులకు విజ్ఞప్తి చేస్తూ ఒక ప్రకటనను విడుదల చేసారు. ఈ నెల 16వ తేదీ వరకు నారాయణపేట, కోస్గి కోర్టులలో నేషనల్ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నారని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని డీఎస్పీ తెలిపారు. తెలిసిన వాళ్లపై ఏమైనా కేసులు ఉంటే వాటిని రాజీ చేసుకొని కోర్టుకు హాజరైనట్లయితే ఆ కేసులను పూర్తిగా క్లోజ్ చేయడం జరుగుతుందన్నారు. యాక్సిడెంట్ కేసులు, కొట్టుకున్న కేసులు, చీటింగ్ కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్న చిన్న దొంగతనం కేసులు, కరోనా సమయం లోని కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, ఇతర రాజీ పడదగు కేసులలో ఈ నేషనల్ లోక్ అదాలత్‌లో రాజీ చేసుకుని క్లోజ్ చేసుకోవచ్చున్నారు. కాబట్టి ఈ అవకాశాన్ని కేసులలో ఉన్న ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోగలరని కోరారు. దీనికోసం ఫిర్యాదు దారుడు, నేరస్తులు అందరూ తమ ఆధార్ కార్డు తీసుకుని సంబంధిత కోర్ట్ ప్రదేశంలో హాజరుకావాలని తెలిపారు. జాతీయ లోక్ అదాలత్‌లో జిల్లా వ్యాప్తంగా బాధితులకు మంచి అవకాశమని దీన్ని సద్వినియోగం చేసుకోవాలనానరు.

# గట్టు విద్యలో ఎప్పుడు అభివృద్ధి చెందుతుంది








నవతెలంగాణ-గట్టు

ఆసియా ఖండంలోనే విద్యలోని వెనుకబడిన మండలం గట్టు మండలం. కానీ రాష్ట్రాలు మారిన జిల్లాలు మారిన మండలాలు వేరైనా విద్యలో మాత్రం అడుగు ముందరకేయలేని పరిస్థితి. కానీ ఏ సభలోనైనా ప్రతి ఒక్క అధికారి గాని ప్రతి ఒక్క ప్రజా ప్రతినిధులు విద్యలో మాత్రమే వెనకబడి చెప్తూనే ఉంటారు. కానీ ఏ ఒక్కరు కూడా విద్యపైన పట్టించుకునే నాధుడు లేరు. ఇలా ఉంటే ఎలా ముందుకు వెళుతుందని మండల ప్రజలు అంటున్నారు. కానీ విద్యను అభివృద్ధి చేయాలని ఎందరో మంత్రులు ముఖ్యమంత్రులు గట్టు మండలం నుంచి ఎన్నో పథకాలు ప్రారంభించిన ప్రయోజనం లేదు. అంతేకాకుండా స్వచ్ఛంద సంస్థలు కూడా గట్టు మండలం దత్తత తీసుకొని కూడా నేటి వరకు విద్యలో మాత్రమే చదవడం లేదు. గట్టు మండలంలోని 372 పోస్టులను 173మంది పోస్టులు మాత్రమే మంజూరైంది. కానీ మండలంలోని 9 జిల్లా పరిషత్ పాఠశాలలో ఉన్నాయి. 2022-23 సంవత్సరంలో స్థలంలో పదో తరగతి ఫలితాలు ఇలా ఉన్నాయి. గట్టు జిల్లా పరిషత్ పాఠశాలలో 47మంది విద్యార్థులకు గాను 44 మంది విద్యార్థులు పాసయ్యారు. మాచర్ల జిల్లా పరిషత్ పాఠశాలలో 71మంది గాను కేవలం 24మంది మాత్రమే పాసయ్యారు. పర్సంటేజ్ 30శాతం, చాకదోన పాఠశాల 28 గాను 12మంది పాసయ్యారు 25శాతం, ఆలూరులో 55మంది గాను 36 పాసయ్యారు 65శాతం, ఇందువాసిలో 28 మంది గాను రెండు మంది పాసయ్యారు. పర్సంటేజ్ 42 శాతం, ఆరగిద్ద జిల్లా పరిషత్ పాఠశాల 15మందికి గాను 13మంది పాసయ్యారు. పర్సంటేజ్ 86.6శాతం, తప్పెట్లపర్స్ ఎంపీహెచ్ డబ్ల్యూ పాఠశాలలో 21 గాను 20 మంది పాసయ్యారు. 95శాతం, బోయిన గూడెం 23మంది గాను 10మంది పాసయ్యారు. 43.5శాతం, గొర్లఖాన్దొడ్డి జిల్లా పరిషత్ పాఠశాల 29 మంది 29 మంది 100శాతం పాసయ్యారు. గత సంవత్సరం ఫలితాలు ఎలా ఉన్నాయి. కానీ 2023-24 సంవత్సరంలో గత సంవత్సరాల కంటే మరి ఈ సంవత్సరం ఫలితాలు ఎలా ఉంటాయి. మరొక పది రోజుల్లో పరీక్షలు ప్రారంభమైతున్నాయి. గత 15 రోజులకు మండలంలోని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా మండలంలోని చాకదోన మాచర్ల జిల్లా పరిషత్ పాఠశాలలో తనిఖీ చేశారు. ఆ పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులు పదో తరగతిలోనే ఉన్న ఇంగ్లీష్ బుక్‌లోని ఉన్న పదాలను చదవమని కలెక్టర్ సంతోష్ విద్యార్థులకు చెప్పారు. కానీ విద్యార్థులు ఇద్దరు లేక ముగ్గురు మాత్రమే ఒక్కో పాఠశాలలో చదివారు. మిగతా విద్యార్థులు ఎవరు సక్రమంగా చదవలేకపోయారు. కానీ పాఠశాలలో ఏం జరుగుతుందో అర్థం కావటం లేదని కలెక్టర్ అన్నారు. ఉపాధ్యాయులపై మీరు సక్రమంగా పాఠశాలకు రావడంలేదని వారిని తెలియజేశారు. ఇలా ఉంటే కనీసం చూసి చదవడానికి రాకపోతే విద్యార్థులు ఎలా పాస్ అవుతారని ఉపాధ్యాయులకు తెలియజేశారు. ఇలా ఉంటే పాఠశాలలో 0శాతంకి వెళ్తుందన్నారు. మరొక పది పదిహేను రోజుల్లో మళ్ళీ వస్తాను ఇలా చెప్పారు ఇలా ఉంటే ఎద్దు ఎలా ముందుకు సాగుతుందన్నారు. 2024 సంవత్సరంలో 10వ తరగతి విద్యార్థులు మొత్తం 335మంది విద్యార్థులు ఉన్నారు, ఇందులోని ఎంతమంది పాస్ అవుతారో ఎదురు చూడాల్సి ఉంది. గట్టు మండలం విద్యాపరిస్థితి రోజురోజుకు దిగజారిపోతుంది. వద్దు ఎవరి నన్నాలి విద్యార్థులనా లేక వారి తల్లిదండ్రులనా, ఉపాధ్యాయులను అనాలా.

**అన్ని పథకాలు గట్టు మండలం నుంచే..**

అక్షరాస్యతకు అభివృద్ధికి సంబంధించి పథకాలన్నీ కూడా ఉమ్మడి రాష్ట్రంలో గట్టు మండలం నుంచే ప్రారంభమయ్యాయి. 1995-96 మొదటి అక్షరాస్యత పెంపొందించేందుకు అప్పటి కలెక్టర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో అక్షర కిరణం పథకం ప్రారంభించారు. మళ్లీ 2003-2004లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చదువుకుందాం రా అనే పథకం గట్టులో ప్రారంభించారు. మళ్ళీ 2011ను మంత్రిగా ఉన్న డీకే.అరుణ సాక్షర భారత్ అనే రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని గట్టు నుంచే మొదలుపెట్టారు. ఇందిరమ్మ బాట సందర్భంగా గట్టుకు వచ్చిన ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి గట్టు సంక్షేమ గురుకుల పాఠశాల విద్యా జ్యోతి పథకాన్ని ప్రారంభించారు. అయినా గట్టు మండలంలోని 1996 నుంచి 2012 వరకు 18శాతం మాత్రమే అక్షరాస్యత నమోదయింది. 2000 సంవత్సరం నాటికి రెండు శాతం పెరిగి 20 శాతానికి చేరింది. 2001 జనాభా లెక్కల ప్రకారం 22.65శాతం నమోదయింది. అక్షర పెంపొందినందుకు ప్రభుత్వాలు తీసుకున్న చర్యలతో గట్టు ఉమ్మడి మండలంలో కొత్తిమీర మాత్రమే పని సాగాలు సాధించగలిగే కానీ 100శాతం, అక్షరాస్యత సాధించాలని లక్ష్యానికి చేరుకోలేదు. 2011 జనాభా లెక్కల ప్రకారం 37 శాతానికి చేరుకుంది. మండలానికి నవోదయ, కేంద్ర విద్యాలయం ఇస్తామని హామీ ఇస్తున్న మనకు నోచుకోవడం లేదు.

పాఠశాలలను ఉపాధ్యాయుల కొరతతో చదువులు అంతంత మాత్రంగానే సాగుతున్నడంతో పిల్లలకు, తల్లిదండ్రులకు, పాఠశాలలకు కాకుండా పనులకు పంపుతున్నారని విమర్శలున్నాయి. ఎక్కువ పదే పాఠశాలలపై పరివేక్షణ లేకపోవడంతో తల్లిదండ్రులు పిల్లలను పొలం పనులకు పంపిస్తున్నారు. ఎంవీఏ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల ఇంటింటికి తిరిగి బడి బయట పిల్లలపై సర్వే చేశారు. మండలంలోని 32 గ్రామాలలో 2,236 మంది పిల్లలు బడి బయట ఉన్నట్లు తెలిసింది. వారంతా ఆరు నుంచి 11ఏళ్ల పిల్లలు వారే, కాని విద్యాశాఖ మాత్రమే కేవలం 173మంది మాత్రమే బడి బయట ఉన్నట్లు చూపుతోంది బడిలో ఉండవలసిన బాల్యం బడి బయట ఉంటూ ప్రజలకు దూరం అవుతున్నారు. ప్రభుత్వాలు ఉపాధ్యాయులను నియమించడం లేదు. బడి బయట పిల్లల కోసం వేటబడి బాట వంటి కార్యక్రమాలు చేపడుతున్నారు. ఫలితాలు ఇవ్వడం లేదు

## ప్రజల మౌలిక సమస్యలు పరిష్కారం కాకుండా మార్పు అసాధ్యం

- రాష్ట్ర నాయకులు ఎం.కృష్ణ
- ఖమ్మం జాతీయ యూనిర్సిటీ సభలకు తరలిన నాయకులు

నవ తెలంగాణ-ఊట్కూర్

ప్రజల మౌలిక సమస్యలు పరిష్కారం కాకుండా మార్పు అసాధ్యం కేంద్రంలో నరేంద్ర మోడీ కార్పొరేటర్లకు సేవ చేస్తున్నారని సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎం.కృష్ణ అన్నారు. ఈనెల 3, 4, 5, ఖమ్మంలో జరుగుతున్న జాతీయ మహా సభలకు మండలంలోని బిజ్వార్, ఆవుసలోనిపల్లి, ఊట్కూర్, పెద్దపోర్ల, కొత్తపల్లి, పెద్దజెట్రం, పగిడిమారి నిడగుర్తి, పులిమామిడి తదితర గ్రామాల నుండి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆదివారం ప్రత్యేక వాహనాలలో భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మూడు విప్లవ పార్టీలు ఐక్యత యూనిటీ సభలను ఖమ్మంలో మూడు రోజులు నిర్వహిస్తున్నాయి. మార్చి 3న ప్రజా ప్రదర్శన బహిరంగ సభ జరుగుతుందని. 18 రాష్ట్రాల నుండి నాయకులు పాల్గొంటున్నారన్నారు. జాతీయ అంతర్జాతీయ మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో దేశంలో పెట్టుబడిదారీ విధానం వేగంగా అభివృద్ధి చెందుతున్న దశలో ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలు ప్రజలపై దోపిడిని మరింతగా పెంచుతున్న దేశ పాలకవర్గాలు సరళీకరణ ప్రైవేటికరణ విధానాలను అమలు చేస్తా దేశంలో సంక్షోభాలు పెరిగి ప్రజల జీవన ప్రమాణాలు పేదరికం దారిద్రం నిరుద్యోగం ఆకలి పెరిగిపోతుందన్నారు ప్రజల మౌలిక సమస్యలు




పరిష్కారం కాకుండా మార్పు అసాధ్యం కేంద్రంలో నరేంద్ర మోడీ కార్పొరేట్లకు సేవ చేస్తున్నారు. ప్రజల రైతుల కార్మికుల ఏ డిమాండ్లను పరిష్కరించలేదని పేర్కొన్నారు. ప్రశ్నించే పోరాడే వారిపై నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నారని ఆరోపించారు. ఐక్యంగా పోరాటాలు నిర్వహించాలని, అందుకు ప్రజలు ప్రజాస్వామిక పార్టీలు మేధావులు కలిసి రావాలని పిలుపునిచ్చారు. పార్టీ డివిజన్ కార్యదర్శి సలీమ్, జీ.వెంకట్ రెడ్డి, డివిజన్ నాయకులు, మండల కార్యదర్శి పిరామాంజనేయులు, ఎల్కోటి చెన్నప్ప, సిద్దు, కే.మల్లేష్, గోవర్ధన్‌రెడ్డి, కనక రాయుడు, బాబు చిన్న బాలు, అంజప్ప, నరసింహ రాజులు, తదితరులు తరలివెళ్లారు.



## ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన వారికి ఘన సన్మానం

**గట్టు :** మండల కేంద్రంలో ఆదివారం షాలేం ఎంబీ చర్చిలో స్థానిక బొజ్జయ్య(ప్రభుత్వ విద్యుత్ లైన్ మెన్), వజ్రమ్మ దంపతుల కుమారులు బి.రాజు (ఫైర్ కానిస్టేబుల్, బి.తేజకుమార్(టీజీటీ షోషల్)టీచర్, కోడలు అభిగ్న(టీజీటీ) టీచర్‌లు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ఏసన్న ఆధ్వర్యంలో శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించి స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బల్గెర ఏసన్న మాట్లాడుతూ అక్షరాస్యతలో వెనుకబడిన గట్టు మండలంలో ఒకే కుటుంబానికి చెందిన వీరు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం గర్వకారణమన్నారు. ప్రతి నిరుద్యోగులు ఇలాంటి వారిని ఆదర్శంగా తీసుకొని కష్టపడి చదివి, కనిపెంచిన తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలన్నారు. అంబేద్కర్ చిత్రపటాన్ని బహుమతిగా అందజేశారు.స్థాయి పెరిగిన జాతి మూలాలు మరువకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో బండారి తూము డేవిడ్ మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్, మారెన్న కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు, గట్టు నరసింహ, బిజ్వారం తిరుమలేష్, అరగిద్దె తిమ్మప్ప, మాచర్ల ఆనంద్ బీఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వీరేష్, మాచర్ల నరసింహులు, దానియేలు, వై.హనుమంతు, లింగపురం మోష, స్వామిదాస్, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక..!



నవతెలంగాణ-నర్వ

ప్రతి ఒక్కరి జీవితంలో గుర్తుండే తీపి జ్ఞాపకాలు చిన్నతనంలోనే ఉంటాయి. తను చదువుకునే రోజులు, చేసే అల్లరి, స్నేహితుల కోసం చేసే ఫైటింగ్లు, వారితో కలిసి ఆడిన ఆటలు, చిన్న చిన్న గ్యాంగ్‌లు అవన్నీ ఓ మధురమైన క్షణాలు. మళ్లీ అవన్నీ గుర్తు చేసుకుంటూ 25ఏళ్ల తర్వాత కలుసుకుని ఆనందంగా గడిపారు. నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు. నర్వ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 25ఏళ్ల తీపి జ్ఞాపకాలను స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక ఘనంగా నిర్వహించారు. 1998-99 విద్యా సంవత్సరం నాటి పూర్వపు విద్యార్థులు 25ఏళ్ల తర్వాత వారు చదువుకున్న పాఠశాలలో కలుసుకుని ఆనందంగా గడిపారు. వాట్సప్ వేదికగా గత రెండు నెలల నుంచి మిత్రులందరూ ఒకరినొకరు పరిచయం చేసుకుని ఈ కార్యక్రమం నిర్వహించుకున్నారు. అప్పట్లో వారికి విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులను సాదరంగా ఆహ్వానించారు. చదువు అనంతరం వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వారు ఒకరోజు ముందుగానే గ్రామాలకు చేరుకున్నారు. ఎన్నో ఏళ్ల తర్వాత ఒకరినొకరు కలుసుకుని మధుర జ్ఞాపకాలను తలుచుకుంటూ సంతోషంగా గడిపారు. వారు చదువుకున్న రోజుల్లో కొన్ని మధుర జ్ఞాపకాలు గుర్తుచేసుకుంటూ సందడి చేశారు. చదువు చెప్పిన గురువులను పూలమాలలు, శాలువా, మెమొంటోస్‌తో ఘనంగా సత్కరించి ఆశీర్వాదాలు తీసుకున్నారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తమ లాంటి ఎంతో మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి, తీర్చిదిద్దిన గురువులను సన్మానించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న స్నేహితు రాలికి ఆర్థిక సహాయాన్ని అందించారు. అనంతరం మృతి చెందిన గురువులు, స్నేహితులకు నివాళులు అర్పిస్తూ మౌనం పాటించారు. పూర్వపు ఉపాధ్యాయులు బ్రహ్మయ్య రామ్ రెడ్డి, భాస్కర్ సింగ్, సత్యనారాయణ రెడ్డి, చెన్నయ్య, ప్రస్తుత ఇన్చార్జి హెచ్‌ఎం రాజేష్, పూర్వపు విద్యార్థులు ఎం.శంకర్, వై.రాఘవేందర్ రెడ్డి, డి.సుదర్శన్, ఎండి రఫీ, హనుమంత్ రెడ్డి, కే.వీరేందర్, వెంకట్ రావు, రఘువీర్, కృష్ణ రెడ్డి, జి.వేణు కుమార్, కే.మహేష్, బాలరాజు, సుమలత, కవిత, ప్రవీణ, గాయత్రి, రాజు, రాములు, సురేష్, వీరేందర్, జీ.సురేష్, లక్ష్మణ్, శ్రీనివాసులు, రఘువీర్, రత్నమాల, భాగ్యలక్ష్మి, రాధా, అమృత, మణెమ్మ చపాల్గొన్నారు.

## ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు సిద్ధం కావాలి

- పూసల్ పహాడ్ టాలెంట్ టెస్ట్ ప్రేరణ సదస్సులో జగపతిరావు



**నారాయణపేట టౌన్ :** విద్యార్థులు బాల్యం నుండే ఉన్నత లక్ష్యాన్ని ఏర్పరచుకొని దాన్ని సాధించుట కోసం ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని పరీక్షల్లో విజేతలుగా నిలవడంతో పాటు జీవితంలో విజేతలుగా నిలవాలని పాలమూరు జిల్ల సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షులు జగపతిరావు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని శీల గార్డెన్‌లో ఏర్పాటు చేసిన పూసల్ పహాడు టాలెంట్ టెస్ట్ విజేతలకు నిర్వహించిన ప్రేరణ సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థుల్లోని ప్రతిభను వెలికి తీయుటకు ఇలాంటి టాలెంట్ టెస్టులు ఎంతో ఉపయోగ పడతాయని, రెండు దశాబ్దాలుగా శేర్ పారిజాత కృష్ణారెడ్డి చేస్తున్న కృషిని ఆయన కొనియాడారు. అనంతరం జిల్లా టాపర్లకు నగదు బహుమతులను, పాఠశాల టాపర్లకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్టోరియల్ అధికారి నాగార్జున రెడ్డి, జిహెచ్‌ఎం బాలకిష్టప్ప, జిల్లా సైన్స్ అధికారి భాను ప్రకాష్, ఉట్కూరు నోడల్ ఆఫీసర్ సురేష్ కుమార్, ఏతఊలు మహ్మద్ రఫీ, అనిల్ కుమార్, ఉపాధ్యాయులు గుంపు బాలరాజ్, నర్సింగప్ప, రామచంద్రారెడ్డి, తిరుపతయ్య,రాములు, విశ్వనాథ్ రెడ్డి, శ్రీనివాస్, శ్రీనాథ్ భాస్కర్ రెడ్డి, కురుమయ్య, గురునాథ్ రెడ్డి, రవికుమార్, కృష్ణ, వెంకటరెడ్డి, తిరుపతి నాయక్ , తార్యా నాయక్, రాం రెడ్డి మౌనిక, తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం ఆత్మీయ సమ్మేళనానికి బయలుదేరిన గౌడ సంఘం నాయకులు



**ఊట్కూర్ :** మహబూబ్‌నగర్‌లోని ఏఎస్ఎస్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన మహబూబ్ నగర్ పార్లమెంట్ గౌడ సంఘం ఆత్మీయ సమ్మేళన సమావేశానికి మండల పరిధిలోని పులిమామిడి ఊట్కూర్ కొత్తపల్లి పగిడి మరి నాగిరెడ్డిపల్లి తదితర గ్రామాల నుండి గౌడ సంఘం సభ్యులు నాయకులు జగదీష్ గౌడ్ రామ చంద్ర గౌడ్, శంకర్ గౌడ్, నారాయణ గౌడ్, సాయిలు గౌడ్, డాక్టర్ రఘు గౌడ్, పగిడి మారి బస్వరాజ్ గౌడ్, నాగిడిపల్లి గోవింద్ గౌడ్, బిజ్వార్ నాగేష్ గౌడ్, పులిమామిడి సురయ్య గౌడ్, కొత్తపల్లి రాజు గౌడ్ బయలుదేరారు.

# పోలియో చుక్కలు చిన్నారులకు రక్షణ



నవతెలంగాణ-ధరూర్

జోగులాంబ గద్వాల జిల్లా కెటిదొడ్డి మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయం దగ్గర ఆశావర్కర్ల ఆధ్వర్యంలో ఆదివారం ఉధృత పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ కార్యక్రమానికి హాజరైన కెటిదొడ్డి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కె.విష్ణుచిత్తుడు పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయించారు. ఈ కార్యక్రమంలో కెటిదొడ్డి మండల కాంగ్రెస్ యువ నాయకులు కె.రామకృష్ణ, ప్రజాపతి, యునుష్, అంగన్వాడీ టీచర్లు ఆసియా సుల్తాన్, అనితా, ఈరమ్మ, ఆశా వర్కర్లు ఉమాదేవి, రమణమ్మ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

**గట్టు :** మండలం పరిధిలోని బల్గేర గ్రామంలో ప్రభుత్వ పాఠశాల యందు ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై పోలియో చుక్కల కార్యక్రమాన్ని జెడ్పిటిసి బస్సు శ్యామల హనుమంతు నాయుడు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రూపవతి కిష్టప్ప, మాజీ సర్పంచ్ సామేలు, బాసుగోపాల్, మద్దిలేటి, ఈరన్న, నల్ల గట్టు రాముడు, ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

**మల్దకల్ :** మండల పరిధిలోని బిజ్వారంలో ఆదివారం మల్దకల్ మండల ఎంపీపీ వై.రాజారెడ్డి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త పార్వతమ్మ, ఆశవర్కర్ కాంతమ్మ, బీఆర్ఎస్ కార్యకర్తలు



రాజానందం, దేవసహాయం, బతుకన్న తదితరులు పాల్గొన్నారు.

**ఉండవెల్లి :** మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలోని 33 సెంటర్ల యందు 138 మంది సిబ్బందితో 4,460 మంది పిల్లలకు చుక్కలు వేసినట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ రిజ్వానా బేగం, వైద్య సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్స్ పోలియో పరివేక్షణ అధికారిగా డాక్టర్ ఇషాద్, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

**ఉండవెల్లి :** అంగవైకల్య సమాజ నిర్మాణ కోసమే పల్స్ పోలే కార్యక్రమాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్నాయని స్థానిక ఎమ్మెల్యే విజయడ అన్నాడు. ఆదివారం స్థానిక పుల్లూరు గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు పల్స్ పోలి చుక్కలు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో





వైద్య సిబ్బంది ఎమ్మెల్యే అభిమానులు స్థానికులు పాల్గొన్నారు.

**అలంపూర్ :** అలంపూర్ పట్టణంలోని అంబేద్కర్ కాలనీ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (హెచ్), పాత మున్సిపల్ కార్యాలయాలలో ఆదివారం ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాలను మునిసిపల్ చైర్ పర్సన్ మనోరమవెంకటేష్ పరిశీలించారు. కార్యక్రమంలో డాక్టర్ రేస్మాభాను, ఏఎన్ఎం శ్యామల, హెల్త్ అసిస్టెంట్ బాలీశ్వరయ్య శెట్టి, అంగన్వాడీలు భారతి, పుష్పలత, ఏమేలమ్మ, రూప, మాధవి, వరలక్ష్మీ, ఆశ కార్యకర్తలు చిట్టెమ్మ, నాగేశ్వరమ్మ, పద్మ, ప్రమీల పాల్గొన్నారు.

**నారాయణపేట టౌన్ :** నారాయణపేట మున్సిపాలిటీ పరిధిలో గల బీసీ కాలనీలో ఆదివారము ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ కే.సౌభాగ్య లక్ష్మి పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో డాక్టర్ నరసింహారావు సగరి, సబ్ యూనిట్ అధికారి అశోక్, ఆశలు, అంగన్వాడీ వర్కర్లు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

**నారాయణపేట టౌన్ :** పుట్టిన పాప నుండి 5 సంవత్సరాల లోపు చిన్నారులకు తప్పని సరిగ్గా పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజన్ని రూపొందించాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ వై.మల్లికార్జున్, కోశాధికారి డాక్టర్ గీత పిలుపు నిచ్చారు. జాతీయ పల్స్ పోలియో దినోత్సవం సందర్భంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ డాక్టర్స్ బృందం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఆదివారం ఏర్పాటు చేసిన పోలియో బూత్ లో చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బాలాజీ రావ్ సింగాడే, గందె కార్తీక్, ఘగన్, అక్షిత, దీపిక, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

**ఊట్కూర్ :** మండల పరిధిలోని చిన్నపొర్లలో ఐదు సంవత్సరాల లోపు ఉన్న చిన్నారులకు వైద్య శాఖ ఏఎన్ఎం దేవిక దేవి పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు పాల్గొన్నారు.